నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
గురువారం | 04 జూలై 2024 | www.navatelangana.com

శునకాలకు నిలయంగా మారిన కలెక్టరేట్





నవ తెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో యదేచ్ఛగా కుక్కలు విశ్రాంతి తీసుకుంటున్నాయి. సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఉన్న వైద్య ఆరోగ్య శాఖకు 'నవతెలంగాణ రిపోర్టర్' బుధవారం వెళ్లగా, అక్కడ పడుకున్న కుక్కలు కనిపించాయి. జిల్లాలో ప్రతిరోజు కలెక్టరేట్‌కు వివిధ పనుల నిమిత్తం వస్తున్న వారు కలెక్టరేట్‌లో కుక్కలను చూసి భయపడుతున్నారు. కలెక్టరేట్‌లో ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్, గ్రౌండ్ ఫ్లోర్ ఎక్కడ చూసినా శునకాలను చూసి ఎక్కడ తమను కరుస్తాయోననని ప్రతి రోజు రోజు భయాందోళనలతో పనులు ముగించుకుని వెళ్తున్నారు. వెంటనే కలెక్టరే ట్ సిబ్బంది స్పందించి కుక్కలు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు

కేసీఆర్‌ను కలిసిన ఎంపీపీ, ఎంపీటీసీలు



నవతెలంగాణ- ములుగు : ఎంపీపీ, ఎంపీటీసీల పదవీ కాలం బుధవారం ముగియడంతో ఎంపీపీ పెద్ద బాల్ లావణ్య అంజన్ గౌడ్ ఆధ్వర్యంలో ఎంపీపీ కార్యాలయంలో ఎంపీటీసీల వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీటీసీలకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమం అనంతరం మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్‌లో కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా ఎంపీపీ, ఎంపీటీసీలు కలిశారు. పదవులు ఉన్నా లేకున్నా ఎల్లప్పుడూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని వారికి కేసీఆర్ సూచించారు. భవిష్యత్తులో మీకే మంచి పదవులు దక్కుతాయని ఎంపీపీ ఎంపీటీసీలకు కేసీఆర్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, కేబీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కొన్యాల బాల్ రెడ్డి ,ఎంపీటీసీలు రాజేందర్ రెడ్డి, లింగారెడ్డి ,మధుసూదన్ రెడ్డి, హరిబాబు, బొడ్డు ప్రవీణ్, కొన్యాల మమత, నవ్య శ్రీ ,మండల మహిళా అధ్యక్షురాలు వంగ అక్షిత రెడ్డిలు పాల్గొన్నారు.

జీతాలు లేక .... పారిశుద్ధ్య కార్మికుల భిక్షాటన



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గత ఏడు నెలలుగా జీతాలు రాక రామగోసపడుతున్నామని గజ్వేల్ మండలం గ్రామ పంచాయతీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం గజ్వేల్ ఐఓసి బిల్డింగ్ వద్ద వినూత్నంగా భిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో తాము చేస్తున్న సేవలను ఎవరు గుర్తించడం లేదన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం ఒక్క నెల జీతాలు ఆపలేదని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి ఏడు నెలలు గడుస్తున్నా తమను పట్టించుకోకపోవడం సరికాదన్నారు. గ్రామాలలో ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న తరుణంలో పారిశుద్ధ పనులు చేయకపోతే తమను ఇబ్బంది పెట్టే వారే కానీ తమకు జీతాలు ఇవ్వడంలో మొగ్గుచూపుడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించి, తమ అకౌంట్లో జీతాలు వేయాలని కోరారు. లేనిపక్షంలో నిరసనలు ఉధృతం చేసి, రాష్ట్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ పంచాయతీ కార్మికులు నర్సయ్య, సత్తయ్య, వెంకటేష్, స్వామి, సీఐటీయూ నాయకులు చారి, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-వర్గల్

గత ఆరు నెలలుగా గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులు జీతాలు చెల్లించకపోవడంతో మండలంలోని మైలారం గ్రామంలో జీపీ కార్మిలకులు నిరసన వ్యక్తం చేస్తూ భిక్షాటన చేపట్టారు. నిత్యం ప్రజల అవసరాలను తీర్చుతూ సేవ చేసే తమకు జీతాలు అందకపోవడంతో ఇల్లు గడవడం ఇబ్బందిగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ సమస్యలను గుర్తించి సకాలంలో జీతాలు అందేలా చూడాలని కోరారు. ఈ భిక్షాటన కార్యక్రమంలో జీపీ కార్మికులు ఎల్లయ్య, ఎల్లం, సాయమల్లు పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయం అంటేనే ప్రజా సేవ

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-మద్దూరు

రాజకీయమంటేనే ప్రజాసేవ అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీల, పదవి కాలం ముగియడంతో వారి సన్మాన కార్యక్రమానికి, జనగామ ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలను శాలువా, మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మద్దూరు మండలం ఒక చరిత్ర గల మండలమని, ఈ ప్రాంత ప్రజలు సాయుధ పోరాటం, నక్సల్స్ పోరాటం, తెలంగాణ ఉద్యమంలో ఎంతో కీలక పాత్ర పోషించారన్నారు. రాజకీయం అంటేనే ఒక సేవ అని ఆయన తెలిపారు. రాజకీయ పార్టీలే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయని. ప్రజా ప్రతినిధులుగా అందులో భాగస్వాములు కావడం అదృష్టమన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఎంపీపీ తేలేని నిధులు మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి మాజీ మంత్రి హరీష్ రావు దగ్గర రూ.8 కోట్ల నిధులు తెచ్చారని ఆయన తెలిపారు. పార్టీలకతీతంగా జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి, మండల అభివృద్ధికి కృషి చేశారని ఆయన తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి తన వంతు కృషి ఎప్పుడూ ఉంటుందని ఆయన తెలిపారు. జనగామ నియోజకవర్గ ప్రజలు ఎవరైనా తన ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలు పొందవచ్చని ఆయన తెలిపారు. ఎంపీటీసీలు పదవి కాలం ముగిసినా, రానున్న రోజులలో మరింత భవిష్యత్తుతో ఎదగాలని ఆయన కోరారు. అంతకుముందు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచాక మొదటిసారి మద్దూరు మండల పరిషత్ కార్యాలయానికి రావడంతో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని శాలువా, మెమోంటోలతో ఘనంగా సనానించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ రాధిక, తహశీల్దార్ సంజీవ్ కుమార్, ఎంపీడీవో రామ్మోహన్, వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమ మల్లేశం, ఎంపీటీసీలు చెట్యూరి కళ్యాణి కమలాకర్ యాదవ్, గుజ్జుక సమ్మయ్య ,నందన బోయిన నరసింహులు, ఇర్రి రాజేశ్వర్ రెడ్డి, కూరెల్ల రాజు గౌడ్, సత్య కళ, ఇస్లావత్ నంకు, బొప్పా కనకమ్మ నాగయ్య, కో ఆప్షన్ మెంబర్ ఎండి జిలాని, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా నియోజకవర్గ అధ్యక్షుడు చెట్యూరి కమలాకర్ యాదవ్, మాజీ సర్పంచులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మండలాలకు.. ప్రత్యేక అధికారులు

- నేటితో జెడ్పీటీసీ, ఎంపీటీసీల పదవి కాలం ముగింపు
- ప్రతి మండలానికో జిల్లా స్థాయి అధికారికి బాధ్యతలు
- మూడు జిల్లాల్లో ఇక నుంచి ప్రత్యేక అధికారులే
- నేడు సంగారెడ్డి జెడ్పీ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లా ప్రజా పరిషత్, మండల ప్రజా పరిషత్‌ల పదవి కాలం ముగియడంతో గురువారం నుంచి ప్రత్యేక అధికారుల పాలన షురూ కానుంది. రాష్ట్ర వ్యాప్తంగా జెడ్పీటీసీ, ఎంపీటీసీల ఐదేళ్ల పదవి కాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ మేరకు ఉమ్మడి మెదక్ జిల్లాలో కూడా జిల్లా కలెక్టర్లు ప్రతి మండల పరిషత్‌కు ఒక జిల్లా స్థాయి అధికారిని ప్రత్యేక అధికారులుగా నియమించారు. ఇక ప్రజా ప్రతినిధులు కాకుండా ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనుంది.



ఉమ్మడి మెదక్ జిల్లాలో మూడు జిల్లా ప్రజా పరిషత్‌లు ఉన్నాయి. అదే విధంగా సంగారెడ్డి జిల్లాలో 25 జెడ్పీటీసీలు, 295 మంది ఎంపీటీసీలున్నారు. సిద్దిపేట జిల్లాలో 23 మంది జెడ్పీటీసీలు, 224 మంది ఎంపీటీసీలు, మెదక్ జిల్లాలో 20 మంది జెడ్పీటీసీలు, 189 మంది ఎంపీటీసీలున్నారు. వీరి ఐదేళ్ల పదవి కాలం ముగిసింది. జెడ్పీటీసీలు, ఎంపీటీసీల పదవి కాలం ముగిసే లోపే ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా వరుస ఎన్నికల వల్ల ప్రభుత్వం వాయిదా వేసింది. ప్రజా ప్రతినిధులతో కూడిన పాలక వర్గాలు రద్దు కావడంతో ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం జిల్లా, మండల పరిషత్‌లకు కూడా ప్రత్యేక అధికారుల పాలన అమల్లోకి తెచ్చింది. ఇప్పటికే గ్రామ పంచాయతీల్లో పాలక వర్గాలు రద్దు అయ్యాయి. అక్కడ కూడా ప్రత్యేక అధికారుల పాలనే కొనసాగుతుంది. మరో రెండు నెలలు పూర్తయితే మున్సిపాలిటీల పాలకవర్గాల పదవి కాలం కూడా ముగియనుంది. దీంతో అక్కడ కూడా ప్రత్యేక అధికారుల పాలనే రానుంది. మూడు స్థాయిల్లో ఉన్న స్థానిక సంస్థలకు రాజ్యాంగా స్ఫూర్తికి అనుగుణం ఎన్నికలు జరపాల్సి ఉంటది. అయితే వరుస ఎన్నికలు రావడంతో పాటు బీసీ జనగనన చేయకపోవడం వంటి అంశాల వల్ల స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేశారు.

నేడు సంగారెడ్డి జెడ్పీ సమావేశం

సంగారెడ్డి జిల్లా పరిషత్ ఐదేళ్ల పదవి కాలం ముగియనుండడంతో చివరి రోజు గురువారం సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జెడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి తెలిపారు. ఐదేళ్లు ప్రజలకు సేవ చేసిన జెడ్పీటీసీలను ఈ సందర్భంగా సన్మానించనున్నారు. ఇప్పటికే మెదక్, సిద్దిపేట జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశాలు కూడా జరిగాయి. చివరి సమావేశం సందర్భంగా చివరి ఎజెండా అంశాలపై చర్చించారు. అదే విధంగా ప్రజా ప్రతినిధుల సేవలకు గుర్తుగా సన్మాన కార్యక్రమం కూడా నిర్వహించారు.

సంగారెడ్డి జిల్లాలో ప్రత్యేక అధికారులు

సంగారెడ్డి జిల్లాలో కలెక్టర్ నియమించిన ప్రత్యేక అధికారులు ఇలా ఉన్నారు. అమీన్‌పూర్-కొండల్‌రావు (డీఎంసివిల్‌సప్లయ్), ఆందోల్-ఆర్.గీత (పీడీ,మెప్మా), గుమ్మడిదల-టి.అఖిలేశ్‌రెడ్డి (డీడీ ఎస్సీ వెల్ఫేం), హత్నూర-ఆర్.స్వప్న (డిప్యూటీ సీఈఓ జెడ్పీ), ఝరాసంఘం-శ్రీహిణేష్ (ఏడీ సర్వేల్యాండ్), జిన్నారం-పి.సోమేశ్వర్‌రావు (డీహెచ్అండ్ఎస్ఓ), కల్హేర్-కె.అంబికాసోనీ (జిల్లా వ్యవసాయ అధికారి), కంది-లలితకుమారి (డీడ్బ్యూ అండ్‌సీడబ్ల్యూఓ), కంగ్టి- శ్రీనూతన్ (ఏడీఏ నారాయణఖేడ్), కోహీర్-డి.సతీష్ (జిల్లా మత్స్య శాఖ అధికారి), కొండాపూర్-టి.ప్రసాద్ (డీసీఓ), మనూరు-ఎం.రఘుబాబు (ఏడీ మైన్స్), మొగుడంపల్లి-మురళీమోహన్ (డీడీ డైరీ), మునిపల్లి-ఎస్‌బీ రామచారి (ఈడీ ఎస్సీ కార్పొరేషన్), నాగిల్‌గిద్ద- బలరాం (జిల్లా ఆడిట్ అధికారి), నారాయణఖేడ్-సీ.శ్రీధర్‌రావు (జిల్లా అటవీ అధికారి), న్యాల్‌కల్- రవిందర్‌రెడ్డి (డీసీఎల్), పటాన్‌చెరు-దేవుజా (జిల్లా మైనార్టీ అధికారి), పుల్కల్- బాలరాజ్ (అదనపు డీఆర్‌డీఓ), రాయికోడ్-జగదీశ్ (ఈడీ బీసీ కార్పొరేషన్), సదాశివపేట-ఎస్.వెంకటేశ్వర్లు (డీఈఓ), సంగారెడ్డి-జి.రామచంద్రర్‌రావు (జిల్లా యూత్,స్పోర్ట్ అధికారి), సిర్గాపూర్-వెంకటేశ్వర్‌రావు (డీడీ గ్రౌండ్ వాటర్), వట్‌పల్లి-ఎం.ఫిరంగి (డీటీడబ్ల్యూఓ), జహీరాబాద్-బిక్షపతి (ఏడీఏ జహీరాబాద్) ప్రత్యక అధికారులుగా కొనసాగనున్నారు.

ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తా

- పార్టీలకతీతంగా అభివృద్ధిలో పోటీపడాలి
- ప్రజాసేవలో ఉంటే పదవులు వస్తూనే ఉంటాయి
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





నవతెలంగాణ-కోహెడ

కోహెడ మండలంలోని తంగళ్ళపల్లి గ్రామ పరిధిలో నాలుగు పాఠశాలలను ఒకే వద్ద ఏర్పాటు చెసేందుకు కృషి చేస్తానని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ అధ్యక్షతన నిర్వహిస్తున్న సర్వసభ్య సమావేశానికి, ఎంపీటీసీల పదవి విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీటీసీల పదవీకాలం పూర్తి అయిందని ఆందోళన చెందవద్దని ప్రజా సేవలో ఉంటే పదవులు వాటంతట అవే వస్తాయన్నారు. పార్టీలకతీతంగా ఎంపీటీసీలు తాము చేసిన అభివృద్ధి పనులకు దీటుగా మరింత ప్రజాసేవ చేసేందుకు ఉన్నత పదవులు అధిష్టించాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడించారు. రాజకీయాల్లో విమర్శలు హేతుబద్ధంగా ఉండాలన్నారు. రాజకీయ నాయకుల మధ్య విమర్శలు, వాదోపవాదాలు ఎంతగా జరిగినా తిరిగి అవి కలిసే దారి ఒకటే అయి ఉండే విధంగా ఉండాలని తన రాజకీయ గురువైన మాజీ ఎంపీ చొక్కారావు పలుమార్లు తమతో చెబుతుండేవారని గుర్తుచేశారు. గత ప్రభుత్వాల కాలంలో స్థానిక సంస్థలు నిర్వీర్యం అయ్యాయని నిధుల కోసం హక్కుల కోసం చేసిన పనుల డబ్బు విడుదల కోసం గవర్నర్‌ను కలిసి మొరపెట్టుకోవాల్సిన దుస్థితి తలెత్తిందని గుర్తు చేశారు. మంచినీటి సదుపాయం నిమిత్తం 110 సెగ్మెంట్లలో రూ.8 కోట్లు మంజూరీ తెప్పించామన్నారు. అలాగే పాఠశాలలో కనీస వసతుల కల్పనకు కృషి చేశామన్నారు. అంతకుముందు వివిధ శాఖలపై సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖపై సమీక్షా సమయంలో ఎంఈఓ అందుబాటులో లేకపోవడంతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలకు జవాబుదారితో పని చేయాలన్నారు. అప్పుడే ప్రజల మన్నలను పొందుతామన్నారు. అనంతరం ఎంపీపీ కొక్కుల కీర్తి, జెడ్పీటీసీ నాగరాజు శ్యామల, ఎంపీటీసీలను మంత్రి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామ్మూర్తి, తహసిల్దార్ కే. సురేఖ, ఏసీపీ వాసాల సతీష్, ఎస్సై తిరుపతి, వైద్యాధికారి నిమ్రా, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పాలన చేతకాక ప్రతిపక్షాలపై ప్రతీకార చర్యలు

- కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు, హత్యలు
- అధైర్య పడవద్దు, భవిష్యత్తు మనదే
- మాజీమంత్రి హరీష్ రావు



నవతెలంగాణ-దుబ్బాక

సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ పాలించే చేతకాక ప్రతిపక్షాలపై ప్రతీకార చర్యలకు పాల్పడుతుందని, కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు, హత్యలు, మానభంగాలు పెరిగాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు రావు ధ్వజమెత్తారు. పాలన గాలికి వదిలేసారని..ఏడు నెలలుగా పల్లెలన్నీ మురికి కూపాలైనాయని రాష్ట్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కార్యకర్తలు అధైర్యపడవద్దని, భవిష్యత్తు మనదేనని ధీమా కల్పించారు. బుధవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ "స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన" కార్యక్రమానికి సిద్దిపేట జెడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావు హాజరై మాట్లాడారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఐదేళ్లుగా కష్టపడి కరోనా కాలంలోనూ ప్రజలకు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. కొత్త ప్రభాకర్ రెడ్డి విజయంలో.. పార్లమెంట్ ఎన్నికల్లోనూ దుబ్బాక నియోజకవర్గం రాష్ట్రంలోనే మంచి మెజార్టీని ఇచ్చిందని అభినందించారు. ఇంతటి సేవలందించిన ప్రజాప్రతినిధులను ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి ఒక మంచి కార్యక్రమం ద్వారా గౌరవించడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో పాలన గాడి తప్పి..లా అండ్ ఆర్డర్ ఆగమైందన్నారు. ఏడు నెలలుగా కరెంటు కోతలు, రైతు ఆత్మహత్యలు, హత్యలు, మానభంగాలు పెరిగిపోయాయని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో ఓ రైతు, సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో కలెక్టర్ ఆఫీస్‌లో మరో రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు. పరిపాలన చేతకాక ప్రతిపక్షాలపై కుట్రలు, కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. ఆశాలు, అంగన్వాడీలు, టీచర్లకు నోటీసులు ఇచ్చారని, వృద్ధాప్య పింఛన్లు రైతుబంధు కళ్యాణ లక్ష్మి ఇలా చెప్పుకుంటూ పోతే అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ సర్కారు సకాలంలో ఏ ఒక్క స్కీమ్‌ను అందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దుబ్బాక నియోజకవర్గంలోని ఎంపీపీలు, జెడ్పీటీసీలు, తాజా మాజీ సర్పంచ్లు, నామినేటెడ్ ప్రజాప్రతినిధులను మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డిలు మెమోంటోలు అందించి శాలువాలతో సత్కరించారు.

కాంగ్రెస్‌ది దుర్మార్గమైన పాలన

ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

గడిచిన ఏడు నెలలుగా కాంగ్రెస్ సర్కారు ఏ ఒక్క పనిని కూడా మంజూరు చేయలేదని, అధికారులకు ఫోన్లు చేసినా ఎత్తట్లేరని, ఇంతటి దుర్మార్గమైన ప్రభుత్వాన్ని తాను ఎప్పుడు చూడలేదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. దుబ్బాక మున్సిపాల్టీకి కేసీఆర్ సర్కారు రూ.10 కోట్లు మంజూరు చేస్తే ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ ఆ నిధుల్ని వెనక్కి తీసుకున్నారని మండిపడ్డారు. నియోజకవర్గంలో గ్రామాలకు సరైన రహదారులు లేవన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి మంచి మెజార్టీని అందించారని హర్షం వ్యక్తం చేశారు. కార్యకర్తలు అధైర్యపడవద్దన్నారు. అండగా తాము ఉంటామని, వచ్చేది మన ప్రభుత్వమేనని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజమౌళి, కోమటిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, మనోహర్ రావు, సోలిపేట సతీష్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, ఎంపీపీలు కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, సరిత, జెడ్పీటీసీలు కడతాల రవీందర్ రెడ్డి, సుకూరి లక్ష్మి లింగం, బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుండెల్లి ఎల్లారెడ్డి, పలువురు ఎంపీటీసీలు, కోఆప్షన్ మెంబర్లు, మాజీ సర్పంచ్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఒకరు మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు.. హైదరాబాద్ తరలింపు
- స్పందించిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్
- ఘటనా స్థలానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే
- మృతుడి కుటుంబానికి హామీ ఇవ్వాలని డిమాండ్
- అధికారులు, యూనియన్ నాయకులతో చర్చలు



చంద్రశేఖర్ (ఫైల్)

నవతెలంగాణ-జోగిపేట

సబ్ స్టేషన్ ఆపరేటర్ నిర్లక్ష్యం కారణంగా ఓ నిండు ప్రాణం బలి కాగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా ఆందోలు మండలం ఎర్రరం గ్రామ శివారులో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నేరేడు గుంట సబ్‌స్టేషన్‌లో జేఎల్ఎంగా పని చేస్తున్న చంద్రశేఖర్ (27), ఆర్టిజన్ కార్మికుడిగా పనిచేస్తున్న దేవునూరి మాణిక్యంలు బుధవారం మధ్యాహ్నం ఎర్రారం గ్రామ శివారులోని ట్రాన్స్ఫార్మర్ వద్ద పనులు చేసేందుకు వెళ్లారు. అయితే డాకుర్ సబ్‌స్టేషన్ పరిధిలోకి ఆ ట్రాన్స్ ఫార్మర్ ఉండడంతో సబ్‌స్టేషన్లో ఆపరేటర్‌గా పనిచేస్తున్న పాపాగౌడ్‌కు ఎల్‌సీ ఇవ్వాలని కోరారు. అంతకుముందే డాకూర్ గ్రామంలో మరొకరు ఎల్‌సీ తీసుకున్నారు. ముందుగా డాకూరు గ్రామంలో ఎల్‌సీ తీసుకున్న వారి పని పూర్తికావడంతో.. వారు ఎల్‌సీ రిటర్న్ అని చెప్పారు. అయితే మరొకరు కూడా ఎల్‌సి తీసుకున్నారంన్న విషయాన్ని ఆపరేటర్ మర్చిపోయి.. కరెంటు సరఫరా చేశాడు. దాంతో ఎర్రారం వద్ద మరమతులు చేస్తున్న చంద్రశేఖర్ అక్కడ కక్కడే మృతి చెందాడు. గద్దె పైన ఉండి పని చేస్తున్న మాణి క్యం కూడా పక్కకు పడిపోయాడు. మాణిక్యానికి తీవ్ర గాయాలు కావడంతో జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేసి.. మెరుగైన వైద్య చికిత్సల కోసం హైదరాబాదు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మరోపక్క మృతుడు పుల్కల్ మండలం పెద్దరెడ్డిపేట గ్రామానికి చెందిన వారు కావడంతో మృతుడి బంధువులు ఘటనా స్థలానికి చేరుకొని బోరున విలపించారు. మృతుడి కుటుం బానికి న్యాయం చేసే వరకు ఇక్కడ మృత దేహాన్ని తీసేది లేదని ధర్నాకు దిగారు. విషయం తెలుసు కున్న జోగిపేట డీఈ శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి భూపాల్ రెడ్డిలు వారిని సముదా యించే ప్రయత్నం చేశారు. ఘటన స్థలానికి జోగి పేట సీఐ అనిల్ కుమార్, ఎస్ఐ అరుణ్ కుమార్ గౌడ్‌లు చేరుకొని సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ఇక్కడి నుంచి కదలమని మృతుడి బంధువులు అక్కడే ఉన్నారు. మృతుడి కుటుంబంలో ఉద్యోగం కల్పించా లని డిమాండ్ చేశారు. ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరారు.

డ్యూటీ డాక్టర్‌తో ఫోన్లో మాట్లాడిన మంత్రి..

ఈ విషయాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామో దర్ రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్ప ందించి జోగిపేట ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్న క్షతగాత్రుడి గురించి డ్యూటీ డాక్టర్ సిద్ధార్థను ఫోన్లో అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం జిల్లా ఆసుపత్రికి పంపిం చాలని ఆదేశించారు. మృతుడి కుటుం బానికి కూడా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

ఘటన స్థలాన్ని పరిశీలించిన చంటి క్రాంతి కిరణ్..

మండల పరిధిలోని కంసాన్పల్లి గ్రామంలో ఓ కార్యకర్త ఇంట్లో ఇటీవల మృతి చెందడంతో బుధవారం పరామర్శించడానికి మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ వెళ్లగా.. ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకురావడంతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ప్రభుత్వం మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. క్షతగాత్రునికి కూడా ప్రభుత్వం మెరుగైన వైద్య చికిత్సలు చేయించి ప్రభుత్వం పరంగా ఆదుకోవాలనిన్నారు.

అన్ని విధాలుగా ఆదుకుంటాం : డీఈ శ్రీనివాస్

చంద్రశేఖర్, మాణిక్యం కుటుంబాలను డిపార్ట్మెంట్ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని జోగిపేట డీఈ శ్రీని వాస్ హామీ ఇచ్చారు. డిపార్ట్మెంట్ పరంగా వారికి రావాల్సిన బెనిఫిట్స్ అందే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మాణిక్యం ఆరోగ్య విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయసమని స్పష్టం చేశారు. అదేవిధంగా ఉన్నతాధికారుల ఆదేశా లతో ఆపరేటర పాపాగౌడ్‌ను సస్పెండ్ చేసినట్టు చెప్పారు.

వీడ్కోలు సమావేశంలో జెడ్పీచైర్‌పర్సన్ భావోద్వేగం



నవతెలంగాణ-పుల్కల్

ఉమ్మడి మండల ఎంపీటీసీల, జెడ్పీటీసీల పదవీకాలం ముగియడంతో బుధవారం పుల్కల్ ఎంపీడీవో సమావేశ మందిరంలో వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. పుల్కల్ మండల జెడ్పీటీసీగా పోటీ చేసి గెలిచి.. జెడ్పీ చైర్‌పర్సన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన మంజుశ్రీ జైపాల్‌రెడ్డి ప్రత్యేకంగా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఐదేండ్ల పాటు ప్రజలకు సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉన్నదని భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పుల్కల్ ఉమ్మడి మండలంలో సాధ్యమైనంత వరకు సేవ చేశానన్నారు ప్రజలకు సేవ చేయడంలో ఉన్న సంతోషం ఇంకెక్కడా దొరకదన్నారు. ఒకవేళ మళ్లీ తమ కు అవకాశం వస్తే.. పుల్కల్ ఉమ్మడి మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానన్నారు. గత ఐదేళ్ల కాలంలో ప్రభుత్వం నుంచి సరిపడా నిధులు రాకపోవడంతో గ్రామాలను పూర్తిగా అభివృద్ధి చేయలేకపోయామన్నారు. ఉమ్మడి మండలంలో ఉన్న ఎంపీటీసీలకు కూడా నిధులు రాకపోవడంతో గ్రామాలను అభివృద్ధి చేయలేకపోమని తీవ్ర ఆవేదన చెందారన్నారు. కాగా ఐదేండ్ల పాటు అధికారం ఇచ్చిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్కల్ మండలాధ్యక్షురాలు చైతన్య భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో ఆనంద్ మేరీ, సూపరింటెండెంట్ శ్రీనివాస్, పీఆర్ఏఈ శశి కుమార్, ఎంపీటీసీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రతి ఒక్కరూ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవ సాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ జడ్జి రమేష్ అన్నారు. జిల్లా శిశు సంక్షేమ శాఖ, మహిళ సాధికారత కేంద్రం భేటీ బచావో- భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా మరియు జిల్లా న్యాయ సేవాదికర సంస్థ అధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఇస్నాపూర్‌లో న్యాయ చట్టాల పై సంయుక్త అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి రమేష్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, జీవితంలో ఒక లక్ష్యాన్ని పెట్టుకొని అందరూ లక్ష్యం చేరే వరకు ప్రయత్నం చేయాలన్నారు. ర్యాగింగ్ మరియు న్యాయ సేవలు వంటి అంశాలను మరియు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని.. తల్లిదండ్రులను గౌరవిస్తూ చదువును పూర్తి చేయాలని సూచించారు. సోషల్ మీడియా కలిగే నష్టాల ద్వారా జాగ్రత్త వహించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఉద్యోగాన్ని సాధించి జీవితంలో గొప్పగా నిలబడాలి ఆకాంక్షించారు. అదేవిధంగా మూడు కొత్త చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత మరియు భారతీయ సాక్ష్యా అధినీయం చట్టాలను గురించి వివరించారు. పటాన్‌చెరు ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ.. మహిళలకు సంబంధించిన భద్రత రక్షణ ముందంజలో వుంటామన్నారు. సైబర్ క్రైమ్స్ పోక్సో చట్టం గురించి షీ టీం సేవలను గురించి, మాదకద్రవ్యాల నిర్మూలనకు అందరు సహాయపడాలని 1930 మరియు 100 హెల్ప్ లైన్ నంబర్లని ఉపయోగించుకోవాలని సూచించారు.జిల్లా మహిళా సాధికారత కేంద్రం కో-ఆర్డినేటర్ పల్లవి మాట్లాడుతూ.. మిషన్ శక్తి స్కీమ్ లో భాగంగా మహిళలకు, ఆడపిల్లలకి సంబంధించిన సేవలను గురించి వివరించారు. బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా,బాల కార్మికుల నిర్మూలన, సఖీ సేవలను గురించి, బాల బాలికలు సమానం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ జయశ్రీ, షీ టీం శివకుమార్, ముంతాజ్, జీఎస్ విశాల పాల్గొన్నారు.

పద్మశాలీల సమస్యలు పరిష్కరిస్తాం

- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- కాంగ్రెస్‌లో చేరిన పద్మశాలి నాయకులు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ నియోజకవర్గంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలీల సమస్యలు పరిష్కరిస్తామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా చేనేత కార్మికులు చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు గాజుల భగవాన్ నేత, పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొలి వెంకట నారాయణ, పాము రాజన్న, మార్కండేయ స్వామి ఆలయ బాధ్యులు వేముల వెంకట రమణ, జనగామ గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు సాదుల యాదగిరి, వేముల వీరాస్వామి, గాదాసు రాజు, వివిధ గ్రామాల పద్మశాలి సంఘం అధ్యక్షులు పద్మశాలి సంఘాల నాయకులను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బలహీన వర్గాల శాఖ మంత్రిగా పద్మశాలి వర్గాల సమస్యలను ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కరిస్తానన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో జౌళి శాఖ ద్వారా మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఏ విధంగా ఈ వర్గాలకు న్యాయం చేయగలమని వారితో మాట్లాడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మండల అధ్యక్షుడు బంక చందు, కెడం లింగమూర్తి నాయకులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-రాయికోడ్



ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోయాయని.. కాబట్టి ప్రతీ ఒక్కరూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ వెంకట్ రెడ్డి సూచించారు. మండల కేంద్రమైన రాయికోడ్‌లోని కస్తూర్బా బాలికల కళాశాలలో బుధవారం విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ మాట్లాడారు. అపరిచితులు ఫోన్ చేసి ఓటిపి అడిగితే చెప్పొద్దన్నారు. ఆకతాయిలతో అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలన్నారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను సక్రమంగా విని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. విద్యార్థులకు పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఎవరైనా ఇబ్బంది కలిగిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ దీపిక, ఉపాధ్యాయులు రాజేశ్వరి, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
గురువారం | 04 జులై 2024 | www.navatelangana.com

ఈఎస్ఐ వైద్యశాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు మెమోరాండం

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్‌లో 50 పడకల ఈఎస్ఐ హస్పిటల్ ఏర్పాటు చేసేలా కృషి చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావుకు వినతి పత్రం అందజేసినట్టు సీఐటీయూ జిల్లా సహా కార్యదర్శి మహిపాల్ తెలిపారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి.. జహీరాబాద్‌లో ఎన్నో పరిశ్రమలు ఉన్నాయని.. ఎంతోమంది కార్మికులు ఈఎస్ఐ సౌకర్యాన్ని కలిగి ఉన్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయినట్టు చెప్పారు. ప్రతినెలా లక్షల రూపాయలు ఈఎస్ఐ బోర్డుకు వారి జీతాల నుండి కట్టి వెళుతున్నాయని.. కానీ కార్మికులకు ఈఎస్ఐ, వైద్యశాల సౌకర్యాలు లభించడం లేదన్నారు. తక్షణమే వైద్య సౌకర్యాలను కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యేను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మహేంద్ర యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ కోసం నేడు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత భోజనం వసతి ఏర్పాటు చేసి వివిధ రకాల శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు డీఆర్‌డీఓ అధికారి జ్యోతి తెలిపారు. 10 వ తరగతి (ఇంటర్/ డిగ్రీ)/ ఐ.టీ.ఏ. ట్రేడ్ చదివిన విద్యార్థులకు సంగారెడ్డిలో ఎన్ఏసీ కన్స్ట్రక్షన్స్, ఐటిఐలో మూడు నెలల పాటు ఎలక్ట్రీషన్ ట్రైనింగ్ కోర్సుకు అడ్మిషన్స్ పొందవచ్చునన్నారు. 18 నుంచి 35 ఏండ్లు కలిగి ఉండి ఉపాధి హామీలో 100 రోజులు పూర్తి చేసుకున్న కుటుంబం వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆసక్తి గల వారు 9491994021, 6303926467లను సంప్రదించాలన్నారు. ఓల్డ్‌డి ఆర్‌డీఏ కార్యాలయంలో నేడు స్క్రీనింగ్ క్యాంపునకు ఆధార్‌కార్డు, సర్టిఫికెట్స్, జాబ్‌కార్డ్‌తో హాజరుకావాలన్నారు.

విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నేడు భారత్ బంద్

నవతెలంగాణ-జహీరాబాద్

నీట్, నెట్ పరీక్షా పేపర్ లీకేజీని నిరసిస్తూ నేడు(గురువారం) విద్యార్థి యువజన సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో భారత్ బంద్‌కు పిలుపునిచ్చిన విషయం విధితమే. అయితే ఈ బంద్‌కు ఎస్ఎస్‌యూఐ విద్యార్థి విభాగం సంపూర్ణ మద్దతు తెలిపిందని.. ప్రతీ ఒక్కరూ బంద్‌లో పాల్గొని దిగ్విజయం చేయాలని ఎస్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హర్షవర్ధన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ట్రిబుల్ ఐటీకి సెలెక్ట్ అయిన గంగారం విద్యార్థి

నవతెలంగాణ-కొండాపూర్



మండలంలోని గంగారం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివిన ఈశ్వర్ ట్రిబుల్ ఐటీ బాసరకు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పండరి నాయక్ తెలిపారు. ఈశ్వర్ సెలెక్ట్ అయినందున గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

ప్రజాసేవకై పునరంకితం కావాలి



నవతెలంగాణ-జిన్నారం

ప్రజా ప్రతినిధులు ప్రజా సేవకు పునరంకితం కావాలని సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత వెంకటేశం గౌడ్ అన్నారు. ఐదేండ్ల పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న బీఆర్ఎస్ సర్పంచులు, ఎంపీటీసీలకు జిన్నారంలో నిర్వహించిన సన్మాన వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధుల సేవలను ప్రశంసించారు. ప్రజా ప్రతినిధులు అందరినీ ఈ సందర్భంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితులు అరెస్ట్

నవతెలంగాణ-న్యాల్‌కల్



భూ తగాదాల విషయంలో అన్నను తమ్ముడు హత్య చేసిన ఘటనలో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని మల్గి గ్రామంలో భూ తగాదాల నేపథ్యంలో గొల్లబాబుపై అతని తమ్ముడు వైద్యనాథ్ దాడి చేసి హత మార్చాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. జహీరాబాద్ రూరల్ సీఐ నహిమెద్దీన్, ఎస్సై రామునాయుడు దర్యాప్తు చేసి.. వైద్యనాథ్, రవి, కళావతి ముగ్గురు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.

ఆక్సిజన్ పార్కులో పరికరాలకు మరమ్మత్తులు



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ పట్టణంలోని ఆక్సిజన్ పార్కులో గల పరికరాలకు బుధవారం మరమ్మతులు చేపట్టారు. మున్సిపల్ పట్టణ వాసులు ఆహ్లాదకర వాతావరణంలో గడపడానికి పార్కులో ఆటలు, ఎక్సర్సైజ్ కు సంబంధించిన పరికరాలు గతంలో ఏర్పాటు చేశారు. అయితే కొన్ని రోజులుగా అవి మరమ్మత్తులకు నోచుకోకపోవడంతో.. నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశాలతో మునిసిపల్ చైర్మెన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, మున్సిపల్ వైస్ చైర్మెన్ ధారం శంకర్ లు బుధవారం ఆయా పరికరాలకు మరమ్మత్తులు చేయించారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ఆక్సిజన్ పార్కును సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

కాజిపల్లికి బస్సు ప్రారంభం



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని కాజిపల్లి పారిశ్రామిక గ్రామానికి మియాపూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును బుధవారం నూతనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కాజిపల్లి జాయింట్ యాక్షన్ కమిటీ నేత దండే రమా కాంత్ మాట్లాడుతూ.. ఖాజీపల్లి నుంచి నిజాంపేట్ మీదుగా సికింద్రాబాద్‌కు ఉదయం 2 ట్రిప్పులు, సాయంత్రం 2 ట్రిప్పులు, ప్రతిరోజు ఉదయం ఉదయం నుంచి ప్రతి గంటకు ఒక బస్సు చొప్పున ఉదయం 6.20 నుండి రాత్రి 9.30 గంటల వరకు నిజాంపేట - కూకట్‌పల్లి ఎక్స్‌రోడ్‌ల వరకు ఆర్టీసీ బస్సులు నూతనంగా కాజిపల్లి గ్రామం నుంచి ప్రారంభమయ్యాయని సంతోషం వ్యక్తం చేశారు. అడిగిన వెంటనే బస్సు సౌకర్యాన్ని కల్పించినందుకు తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్ఎం ఖాన్, మియాపూర్ డిపో మేనేజర్‌లకు జెసి కమిటీ నాయకులు రమాకాంత్ బృందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్, నాగరాజు, రైస్ పటేల్, కుమ్మరి జితేందర్, సురేష్ కుమార్ యాదవ్, ఆకుల కిరణ్, ఎండి హుస్సేన్, ఆకుల నరేష్, భరత్ చారి, కొండ వెంకట్, లక్ష్మణ్, జేఏసీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



వ్యక్తి అదృశ్యం

నవతెలంగాణ-ఝరాసంగం

బంధువుల పెండ్లి కోసం వచ్చిన ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన ఝరాసంగంలో జరిగింది. స్థానిక ఎస్ఐ రాజేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. జహీరాబాద్ పట్టణంలోని మాణిక్ ప్రభు వీధికి చెందిన చిట్టెంపల్లి దిలీప్ (36) తన కుటుంబం సభ్యులతో కలిసి పెళ్లి కోసమై గత నెల 26న ఝరాసంగం గ్రామానికి వచ్చాడు. అయితే దిలీప్ ఝరాసంగంలో ఉండగా గతనెల 28న మిగతా కుటుంబ సభ్యులు రాయికోడ్ మండలంలోని మహబత్‌పూర్‌కు పెళ్లి కోసమై వెళ్లారు. వారు తిరిగి అదే రోజు ఝరాసంగంకు రాగా దిలీప్ ఇంటిలో కనిపించకుండా పోయాడు. అప్పటినుంచి బంధువుల వద్ద, మిత్రుల వద్ద వెతికిన ఆచూకీ లభించకుండా పోవడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. దిలీప్ తల్లి చిట్టెంపల్లి సుబ్బమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు.

కోహిర్ మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-కోహిర్

మండల పరిధిలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మాధవి అధ్యక్షతన సర్వసభ సమావేశం నిర్వహించారు. ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు పదవి ముగియడంతో ఆఖరి సమావేశంలో కొందరి ఎంపీటీసీ గైర్హాజరయ్యారు. కాగా సమావేశంలో విద్యాధికారి శంకర్ మాట్లాడుతుండగా.. వైస్ ఎంపీపీ షాకీర్ అలీ విద్యార్థులకు మంచినీళ్ల లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి వెంటనే మంచినీళ్ల మరమతుల పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో భారతి మాట్లాడుతూ.. ఎంపీటీసీలు, జెడ్పీటీసీల పదవీకాలం ముగిసిందని.. ఇన్ని రోజులు పార్టీలకతీతంగా మండలాభివృద్ధికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ మాధవి, జెడ్పీటీసీ రాందాస్, వైసీపీ షాకిర అలీ, ఎంపీటీసీ మల్లన్న పటేల్, ఎంపీడీవో భారతి స్పెషల్ ఆఫీసర్ వ్యవసాధికారి నవీన్, గ్రామీణ ఉపాధి ఏవో సుదర్శన్, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు రూ.6,000 పెన్షన్ ఇవ్వాలి

- పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.3000కు పెంచాలి
- ఎన్పీఆర్డీ సంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు అతిమెల మానిక్
- సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ ఎదుట వికలాంగులతో కలిసి ధర్నా, బైఠాయింపు

నవతెలంగాణ-సంగారెడ్డి



అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు వెంటనే రూ.6,000 పెన్షన్ ఇవ్వాలని.. పెన్షనర్లకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.300ను రూ.3000కు పెంచాలని ఎన్పీఆర్డీ సంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. వికలాంగుల సమస్యల పరిష్కారానికి జాతీయ వికలాంగుల హక్కుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు వికలాంగుల దగ్గరికి వచ్చి వినతిపత్రం తీసుకున్నారు. అనంతరం మాణిక్ మాట్లాడుతూ.. పెన్షన్లకు కేంద్ర ప్రభుత్వం వాటా 2011 నుండి కేవలం రూ.300 ఇస్తున్నదన్నారు. గడిచిన 13ఏండ్ల కాలంలో నిత్యావసర 300 రేట్లు పెరిగాయని ధరల పెరుగుదల సూచికి అనుగుణంగా పెన్షన్స్ ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అంటున్న కేంద్ర ప్రభుత్వం పెన్షన్స్ ఎందుకు పెంచడం లేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వికలాంగుల పెన్షన్ రూ.6000, వృద్ధులు, వితంతువులతో పాటు ఇతర పెన్షన్స్ రూ.4000లకు పెంచుతామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పడి 7 నెలలు గడుస్తున్నా.. పెన్షన్స్ పెంపు గురించి మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ నిర్ణయం కోసం 44,49,767 మంది ఆసరా లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారన్నారు. 2024 జనవరి నుండే పెంచిన పెన్షన్స్ అమలు చేస్తామని అధికారంలోకి రాక ముందు హామీ ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక పెన్షన్ పెంపు గురించి పట్టించుకోకపోవడం, లబ్ధిదారులను మోసం చేయడమే అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన వికలాంగులకు ఉచిత బస్ ప్రయాణం, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, 2016 ఆర్పిడబ్ల్యుడి చట్టం అమలు వంటి వాటిని వెంటనే చేపట్టాలన్నారు. కాలపరిమితి ముగిసిన సదరం సర్టిఫికెట్స్ వెంటనే రెన్యూవల్ చేయాలన్నారు. 2016 ఆర్‌పీడబ్ల్యుడీ చట్టం కొత్తగా గుర్తించిన 14రకాల వైకాల్యలకు సదరం సర్టిఫికెట్స్ ఇచ్చే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసరా పెన్షన్స్‌లో కేంద్ర ప్రభుత్వం వాటా పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి బస్వరాజు పాటిల్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు పోచయ్య, ఇస్మాయిల్, యం జయలక్ష్మి సహాయ కార్యదర్శులు నర్సిములు, వట్టిపల్లి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



సాయిబాబా ఆలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే దంపతులు

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, సతీమణి అనుపమ రెడ్డితో కలిసి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. అనంతరం పూజా కార్యక్రమం నిర్వహించి ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు సీనియర్ నాయకులు అడ్వకేట్ భోజిరెడ్డి, ముదిరాజ్ శంకర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మాసానిపల్లిలో శ్రీ పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణ పనులు

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండల పరిధిలోని మాసానిపల్లి గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పెద్దమ్మతల్లి దేవాలయ నిర్మాణ పనులు చురుగ్గాసాగుతున్నాయి. నిర్మాణ పనుల్లో భాగంగా స్లాబు పనులను శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు పల్వంచ నారాయణ ముదిరాజ్ బుధవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పెద్దల నిర్ణయం ప్రకారం ఆలయాన్ని నిర్మిస్తున్నట్టు చెప్పారు. సుమారుగా రెండు ఎకరాల భూమిలో.. అధునిక హంగులతో నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. ఆలయ పరిసర ప్రాంతాలలో భక్తుల సౌకర్యార్థం షెడ్లను కూడా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేసినట్లు చెప్పారు. ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నవీన్, సన్నీ, ప్రవీణ్, రాజు, మధు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆషుర్ఖాన్ భూమి ఆక్రమణ

- దొంగ సర్టిఫికెట్లు సృష్టించి.. సంతకాలు ఫోర్జరీ చేశారని బాధితుల ఆరోపణ

నవతెలంగాణ-మునిపల్లి



మండలంలోని అంతారం గ్రామంలో గల ఆషుర్ఖాన్‌కు సంబంధించిన భూమిని ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నాడని బాధితులు వాపోతున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని అంతారం గ్రామంలో గల సర్వేనెంబర్ 11లో 2:22 గుంటల భూమి ఉన్నది. ఈ భూమిలో పకీర్ సర్దార్ పేరుపై 1.11 ఎకరా, పకీర్ ఖైరు పేరుపై 1.11 ఎకరా ఉన్నది. అయితే ఆ భూమిని ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నాడని సర్దార్, ఖైరులు ఆరోపిస్తున్నారు. తమ సంతకాలను ఫోర్జరి చేసి.. భూమిని ఆక్ర మించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తున్నారు. కాగా ఈ భూ విషయమై కోర్టులో కేసు దాఖలు చేశామని.. కోర్టులో కేసు నడుస్తుండగా భూమి గురించి సెటిల్మెంట్ చేసుకో వాలని మండలాధికారులు ఒత్తిడి తెస్తున్నారని బాధితులు వాపోతున్నారు. కోర్టులో కేసు నడుస్తుండగా సెటిల్మెంట్ చేసుకోమని చెప్పడం ఏంటని అధికారులను తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. వక్ఫ్‌బోర్డ్‌లో ఉన్న ఈ భూమికి.. ఇనామ్ భూమి అని నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి పాసు బుక్కులు తయారు చేసుకున్నారని మండిపడుతున్నారు. వాళ్లు కబ్జా చేసేందుకు ప్రయత్నించేంత వరకు తమకు ఈ విషయం తెలి యదని.. కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే తాము అడ్డుకు న్నావని చెబుతున్నారు. ఈ విషయమై న్యాయం చేయా లని.. ఆషుర్ఖాన్‌కు కేటాయించిన భూమి అన్యక్రాంతం కాకుండా కాపాడాలని కోరుతున్నారు.

న్యాయం జరిగేలా చూడండి



గత 45 ఏండ్లు ఆషుర్ఖాన్‌లో పీర్లకు సేవ చేశా. నా తదనంతరం నా కుమారుడు వారసత్వంగా చేస్తున్నాడు. ఈ భూమిని కొందరు ఆక్రమించడం అన్యాయం. మాకు న్యాయం జరిగేలా అధికారులు చూడాలి.

– పకీర్ ఖైరు

మా సంతకాలు ఫోర్జరీ చేయడం బాధాకరం



యాభై ఏండ్లకు పైగా మొహరం పండుగకు పీర్లను ఇక్కడే ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పుడు ఎవరో వచ్చి ఈ భూమి తమకు అమ్మినట్లు చెప్పడం.. మా సంతకాలు ఫోర్జరీ చేయడం బాధాకరం. ఇలాంటి ఆక్రమణ చేసిన వారిపై, ఫోర్జరీకి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

– ఫకీర్ సర్దార్

కలెక్టర్‌కు నివేదిక ఇచ్చాం

అషుర్ఖానాకు కేవలం 2 గుంటల భూమి మాత్రమే ఉన్నది. మిగతా 2:20 గుంటల భూమి వ్వక్ఫ్ బోర్డ్‌లో ఉన్నది. బాధితుల సంతకాలు ఫోర్జరీ చేసిన విషయం నాకు తెలియదు. నేను రాకముందే రిజిస్ట్రేషన్ అయింది. దానికి నాకు ఎలాంటి సంబంధం లేదు. ఆ భూమి వ్వక్ఫ్‌బోర్డ్‌లో ఉన్నందున తమ వద్దకు వచ్చినప్పుడు రిజిస్ట్రేషన్ చేయమని, సెటిల్మెంట్ చేసుకోమని మేము అనలేదు. ఈ భూమి వివాద విషయం కలెక్టర్‌కు నివేదిక ఇచ్చాం. ఈ విషయంలో మా ప్రమేయం ఏమి లేదు.

– తెన్మోలి, తహసీల్దార్

రైతు భరోసాను తక్షణమే విడుదల చేయాలి

నవతెలంగాణ-జహీరాబాద్



ప్రభుత్వం వివిధ రకాల కారణాలు చూపుతూ రైతు భరోసా నిధులను ఖాతాలో జమ చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని.. వెంటనే రైతుల ఖాతాల్లో భరోసా డబ్బులు జమ చేయాలని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు డిమాండ్ చేశారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో డీసీఎంఎస్ చైర్మెన్ శివ కుమార్‌తో కలసి బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వర్షాకాలం ప్రారంభానికి ముందే రైతుల ఖాతాల్లో రైతుబంధు డబ్బులు జమ అయ్యేవన్నారు. కానీ నేడు జూన్ నెల పూర్తై.. జూలై ప్రారంభమైనప్పటికీ నిధులు వేయకపోవడంతో రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే రైతు భరోసా నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వర్షాలు కురుస్తున్నప్పటికీ గ్రామాల్లో నిధుల లేమి కారణంగా పారిశుద్యం లోపించి ప్రజలు అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉన్నదన్నారు. జిల్లాలో రోజుకు ఒక చోట కుక్కల బెడదతో ప్రజలు ప్రాణాలను కోపాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే జహీరాబాద్ నియోజకవర్గంలోని కుక్కలను, పందులనుతరలించి ప్రజలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మెన్, పార్టీ మండలాధ్యక్షులు తట్టు నారాయణ, నర్సింలు, గుండప్ప యాదవ్, విజయకుమార్, ప్రభుపాల్గొన్నారు.

రామచంద్రాపురం డివిజన్లో జోనల్ కమిషనర్ పర్యటన

నవతెలంగాణ-రామచంద్రాపురం



వెస్ట్‌జోన్ జోనల్ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఉపేందర్‌రెడ్డి బుధవారం స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్ వినతి మేరకు మొదటిసారి రామచంద్రాపురం డివిజన్‌లోని పలు కాలనీలను అన్ని శాఖల అధికారులతో కలిసి సందర్శించారు. ఉదయాన్నే కాకతీయనగర్, అశోక్‌నగర్, జ్యోతినగర్, మల్లికార్జున్‌నగర్, రామచంద్రారెడ్డినగర్, పాత రామచంద్రాపురం, శ్రీనివాస్‌నగర్, రాయసముద్రం చెరువు, స్మశానవాటికలను జోనల్ కమిషనర్ పర్యటించారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులు, పెండింగ్‌లో ఉన్న పనులను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనుల్లో అధికారులు, కాంట్రాక్టర్లు జాప్యం చేయకూడదని వెంటనే పనులు పూర్తి కావాలని ఆదేశించారు. జరగాల్సిన సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పార్కుల అభివృద్ధికి నిధులు సమకూర్చేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ సందర్భంగా పలు కాలనీల్లో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్‌కు వినతి పత్రాలు అందజేశారు.

గీతం అధ్యాపకురాలికి సీఎస్ఐఆర్ పరిశోధనా ప్రాజెక్టు

నవతెలంగాణ-పటాన్‌చెరు



హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగంకు ది కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సీఎస్ఐఆర్) ప్రతిష్టాత్మక పరిశోధన ప్రాజెక్టును మంజూరు చేసినట్టు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. కాస్కేడ్ ఉత్ప్రేరకము ద్వారా కోఎంజెమ్ పునరుత్పత్తితో సమన్వయ ఫోటో- బయోక్యాటలిటిక్ హైడ్రోజన్: ఉత్పత్తి' పేరిట చేప డుతున్న ఈ పరిశోధన ప్రాజెక్టు 36 నెలల వ్యవధిలో పూర్తి చేయాలని సీఎస్ఐఆర్ వర్గాలు స్పష్టీకరించినట్టు తెలిపా రు. యాస్పైర్ పథకం కింద ఈ పరిశోధనకు గాను రూ.25.42 లక్షల గ్రాంటును మంజూరు చేశారని, డాక్టర్ గౌసియా బేగం ఈ ప్రాజెక్టుకు ప్రధాన పరిశోధకురాలిగా వ్యవహరి స్తారన్నారు. ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ)తో పాటు లెక్చరర్షిప్ (నెట్) లేదా గేట్ అర్హత సాధించిన వారు ఈ ప్రాజెక్టులో జూనియర్ రీసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్)గా పనిచేయవచ్చని, వారికి నెలకు రూ.37 వేల స్టయిఫండ్ లభిస్తుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు మరింత సమాచారం కోసం డాక్టర్ గౌసియాను 70933 41504లో సంప్రదించాలని, లేదా qbegum@gitam.eduకు ఈ-మెయిల్ చేయాలని సూచించారు. సీఎస్ఐఆర్ నుంచి పరిశోధనా ప్రాజెక్టు పొందిన డాక్టర్ గౌసియా బేగంను గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్చార్జి ప్రిన్సిపాల్. డాక్టర్ ఎం.జి తదితరులు అభినందించి, గడువులోగా పరిశోధనను పూర్తిచేయమని సలహా ఇచ్చినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పది ఎకరాల సాగు భూమికి మాత్రమే రైతుబంధు ఇవ్వాలి



నవతెలంగాణ-ఝరాసంగం

ఎవరైతే పది ఎకరాల లోపు పంటలు సాగు చేస్తున్నారో అలాంటి రైతులకు మాత్రమే రైతుబంధు పథకం వర్తింపజేయాలని ఏడాకులపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సభ్యులు, రైతులు సూచించారు. ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ ఎం. శివకుమార్ అధ్యక్షతన రైతు భరోసా పథకంపై 15 మంది రైతులతో బుధవారం అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. పది ఎకరాల వ్యవసాయ భూములను సాగు చేస్తున్న రైతులకు మాత్రమే రైతు బంధు ఇవ్వాలని కొందరు రైతులు సభ దృష్టికి తీసుకువచ్చారు. మరికొందరు నాలా చేసిన భూములకు ఇవ్వకూడదని, ఒక ఎకరానికి 20వేల చొప్పున మూడు ఎకరాల సాగు భూమికి మాత్రమే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఏడిఏ బిక్షపతి, ఈవో వెంకటేశం, ఏఈఓ రేణుక, సొసైటీ వైస్ ప్రెసిడెంట్రీ కాంతమ్మ, సభ్యులు శ్రీశైలం, భాస్కర్, అనంత్ రామ్ గౌడ్, సీఈవో శ్రీశైలం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ని జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఈనెల 6, 7న జరిగే పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ని జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం.సురేష్ పిలుపునిచ్చారు. స్థానిక టీపీటీఎఫ్ ఆఫీస్ ఎదుట ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన సురేష్ మాట్లాడుతూ.. సంగారెడ్డిలోని టీఎన్‌జీఓ భవన్లో ఈనెల 6,7న రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా సెంట్రల్ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ హరగోపాల్, పీఓడబ్ల్యు జాతీయ కన్వీనర్ సంధ్యక్క హాజరవుతారన్నారు. విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై కౌన్సిల్ సమావేశంలో చర్చిస్తారన్నారు. అలాగే భవిష్యత్ కార్యాచరణ రూపొందించడానికి ఈ సమావేశాలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు సందీప్ నాయకులు అర్జున్ సిద్ధార్థ్, జస్వంత్, అయాన్, సాయి, మధు, విజయలక్ష్మి మీనాక్షి హర్షిత తదితరులు పాల్గొన్నారు.

రూ.30 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-జిన్నారం



మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో రూ.30 లక్షల విలువ గల అభివృద్ధి కార్యక్రమాలకు జిన్నారం ఎంపీపీ దమ్మగౌని రవీందర్ గౌడ్ బుధవారం శంకుస్థాపన చేశారు. వావిలాల, చౌదరిగూడెం, కొర్లకుంట, మాదారం, కొడకంచి, మంగంపేట్, ఉట్ల, రాళ్లకత్వ, శివానగర్, అండూర్, ఇమామ్‌నగర్ గ్రామాల్లో ఎంపీడీవో అరుణ రెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షులు గంగు రమేష్, ఎంపీటీసీలు జానాబాయ్, లావణ్య నరేష్, సంతోష మహేష్ బృందంతో కలిసి అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, ఇతరత్రా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. మరో పది రోజుల్లో మూడు కోట్ల నిధులతో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నట్టు చెప్పారు. జిన్నారం మండలం సర్వోతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆండూర్ సత్యనారాణ, జయప్రకాష్, రాజుగౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్, మాజీ ఉప సర్పంచ్‌లు జింకల రవి,రమేష్ ,రవి గౌడ్, వివిధ గ్రామాల గ్రామ కార్యదర్శులు తదితరలు పాల్గొన్నారు.

మాదారం క్రషర్లపై చర్యలకు వినతి

నవతెలంగాణ-జిన్నారం



మండల పరిధిలోని మాదారం గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న క్రషర్లు, క్వారీలపై చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, మాదారం గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు మాదారం కలాలి రాజు గౌడ్ బృందం తహసీల్దార్ భిక్షపతికి బుధవారం ఫిర్యాదు చేశారు. మంత్రికుంట, మాదారం, దూబగుంట గ్రామాల పాలిట క్రషర్లు, క్వారీలు శాపంగా మారా యన్నారు. స్థానికంగా క్రీడా ప్రాంగణం, చెక్‌డ్యాములు, ఆర్‌అండ్‌బీ రహదారి తదితర అనేక అంశాల్లో క్రషర్లు, క్వారీలు ప్రతిభందకంగా గ్రామస్తుల పాలిట శాపంగా దాపురించాయని రాజు గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రికుంట ఎల్లయ్య, సుదర్శన్ ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

జిన్నారంలో కోర్టు ఏర్పాటు కోసం పనుల పరిశీలన



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు భవన ప్రక్రియలో భాగంగా బుధవారం స్థానికంగా జిన్నారం మండల రెవెన్యూ కార్యాలయం ప్రాంగణం ఆవరణలో గల ఐకెపి భవన పరిసరాలను పరిశుభ్రం చేసినట్టు జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ తెలిపారు. ఈ నెల ఐదున కోర్టు ఏర్పాటు ప్రక్రియ నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా కోర్టు జడ్జి జిన్నారానికి భవనాన్ని పరిశీలించడానికి వస్తున్నట్టు చెప్పారు. భవన ప్రాంగణం పరిసరాలు, పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టినట్టు తెలిపారు. కొద్ది రోజుల్లో కోర్టు భవనం ప్రారంభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దాసరి శ్రీకాంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్, యువజన కాంగ్రెస్ నాయకులు నరేష్, భూమని వెంకటేష్, నర్సింలు డి.వెంకటేష్, మహేష్ ప్రవీణ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మెదక్
గురువారం | 04 జులై 2024 | www.navatelangana.com

ఎరువులను పీఓఎస్ మిషన్ ద్వారా విక్రయించాలి

- డీలర్లు నిబంధనలో అతిక్రమిస్తే కఠిన చర్యలు
- వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఎం గోపాల్



నవతెలంగాణ-నర్సాపూర్

ఫర్టిలైజర్ దుకాణదారులు ఎరువులను పీఓఎస్ మిషన్ ద్వారానే విక్రయించాలని. వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఎం గోపాల్ సూచించారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని ఫర్టిలైజర్ దుకాణాలతో పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణదారులు ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ అధికారులకు రిపోర్టులు అందజేయాలని అన్నారు. స్టాక్ రిజిస్టర్ రోజు వారిగా అప్డేట్ చేయాలని ఆదేశించారు. డీలర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మండలాధికారి దీపిక, వ్యవసాయ విస్తారణ అధికారి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలు



నవతెలంగాణ-మెదక్ టౌన్

తెలంగాణ స్టేట్ కిడ్స్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2024 స్థానిక ఇందిరా గాంధీ స్టేడియం, మెదక్ లో ఉదయము 10 గంటలకు నిర్వహించారు. జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలో అండర్12, అండర్ 10, అండర్ 8 విభాగాల్లో ఎంపికలు జరిగాయి. సుమారుగా జిల్లా నలుమూల నుండి 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 15 మంది క్రీడాకారులను, ఈనెల హైదరాబాదులోని గచ్చిబౌలి గోపీచంద్ అకాడమీలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో మన మెదక్ జిల్లా తరఫున పాల్గొంటారని, మెదక్ జిల్లా కార్యదర్శి ఏ మధుసూదన్ తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో కోచ్ పృధ్వి, మౌలానా, చంటి, రేవంత్, శిల్పా, మమత, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ నాయకుడి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-తూప్రాన్

ఘనంగా కాంగ్రెస్ నాయకుడి జన్మదిన వేడుకలు, మున్సిపల్ చైర్ పర్సన్ భర్త క్రిష్ణ జన్మదిన వేడుకలో పాల్గొన్న, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి. తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి భర్త కృష్ణ జన్మదిన వేడుకలు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో తూప్రాన్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ భర్త కృష్ణ జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పాల్గొని శాలువాతో సన్మానించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, తూప్రాన్ మున్సిపల్ ప్రజలకు మరెన్నో సేవలందించడానికి ముందు ఉండాలని కోరారు. తూప్రాన్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ట్రిపుల్ఐటీలో ఇద్దరు విద్యార్థినీలకు చోటు



నవతెలంగాణ-కొల్చారం

ట్రిపుల్ఐటీలో ఇద్దరు విద్యార్థిని, విద్యార్థులకు చోటు దక్కిందని మండల విద్యాధికారి నీలకంఠం తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 2023-24 విద్యా సంవత్సరంలో రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని. నందిని 10వ తరగతి పూర్తి చేసి10 జీపీఏ సాధించగా, మరో విద్యార్థి. భూపాల్ 9.8 జీపీఏ సాధించినట్లు తెలిపారు. వీరికి బాసర ట్రిపుల్ఐటీలో సీట్ రావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఉపేందర్ రెడ్డితోపాటు ఉపాధ్యాయ బృందం హర్షం, వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

రైతు భరోసా ఐదు నుంచి పది ఎకరాల వరకు ఇవ్వాలి



నవతెలంగాణ-చేగుంట

రైతులకు రైతు భరోసా 5 ఎకరాల నుంచి పది ఎకరాల వరకు ఇవ్వాలని, రామాయం పేట వ్యవసాయ సంచాల కురాలు వసంత సుఖన పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం మండలంలోని ఇబ్రహీంపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ సొసైటీ చైర్మన్ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా పథకం యొక్క అమలుకు సలహాలు, సూచనలు కొరకు రైతు భరోసా అభిప్రాయ సేకరణ ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. రైతులు రైతు భరోసా 5-10 ఎకరాల వరకు ఇవ్వాలి, సాగు చేసిన భూమికి మాత్రమే ఇవ్వాలిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పట్నం తానీషా, డైరెక్టర్స్ కోమండ్ల రాంరెడ్డి, బెదరమైన మల్లేశం, కుమ్మరి స్వామి, గుర్రాల శ్యామల, నర్రా గణేష్, బేగారి భూలక్ష్మి, చేర్యాల సంజీవ రెడ్డి, వీరన్నగారి రఘువీర్ రావు, మేఘవత్ ధంజ్య, మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.


నేటి విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-నర్సాపూర్

నీట్ పరీక్షలను రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ, గురువారం విద్యాసంస్థల బంద్ కార్య క్రమం చేపడు తున్నట్లు, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్య క్షులు హరీష్ వర్ధన్ అన్నారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ, పేపర్ అమ్ముకోవడంపై కేంద్ర ప్రభుత్వం మౌనంగా ఉండడం దారుణమన్నారు. దీంతో 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలు రోడ్డున పడ్డాయని ఆయన మండిపడ్డారు. ఈనెల 6వ తేదీన నీట్ కౌన్సిలింగ్ జరిపే నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. అందులో భాగంగానే విద్యాసంస్థల బంద్ కార్యక్రమం నిర్వ హిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ బందుకు విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభు లింగం, రవితేజ, నవీన్, రవి, మహేష్, విష్ణు రాజు పాల్గొన్నారు.

పత్తి పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

మండలంలోని చిలపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి యాదగిరి, ఈ సందర్భంగా బుధవారం ప్రత్తి, పచ్చి రొట్ట, ఎరువుల పొలాలను సందర్శిం చడం జరిగింది. కొన్ని చోట్ల ప్రత్తి పంట దాదాపుగా 10 నుంచి 15 సెంటీమీటర్ల ఎత్తులో పెరగడం గమనించబడింది. వర్షాలు లేని కారణంగా మొదటగా వేసిన ప్రత్తి పంట ఎదుగుదల తక్కువగా ఉన్నదని తెలియజేసినారు. ఇప్పటి వరకు మండలంలో అన్ని గ్రామాలలో 1850 ఎకరాలలో ప్రతి పంట వేయడం జరిగింది. వర్షాలు పడితే ఇంకను ప్రత్తి పంట వేయడానికి రైతులు సుముఖంగా ఉన్నారు. అలాగే పచ్చిరొట్ట ఎరువులు అయినటు వంటి పెద్ద జనములు, జీలుగలు వేసిన పొలాలు సందర్శించబడినది. రైతులు జనుము, జీలుగ పంటలను 30 నుంచి 35 రోజుల పంటకాలంలో పూత దశలో భూమిలో కలియ దున్నినట్లయితే పంటలకు ఎరువుగా మారుతుంది. వెంబడి వ్యవసాయ విస్తరణ అధికారిని మమత, రైతులు సురేందర్ రెడ్డి, శివ కుమార్, భూమయ్య, విశ్వనాథం తదితరులు ఉన్నారు.

క్రాప్ బుకింగ్‌లో భాగంగా క్షేత్ర స్థాయి పంటల పరిశీలన



నవతెలంగాణ-నార్సింగి

రామాయంపేట వ్యవసాయ డివిజన్ ఏ.డీ.ఏ వసంత, సుగుణ, నార్సింగి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభణతో పాటు బుధవారం మండల పరిధి గ్రామమైన భీంరావు పల్లిలో క్షేత స్థాయి పంటల పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వారం క్రాప్ బుకింగ్ సర్వే పర్యవేక్షణలో భాగంగా గ్రామములోని ఇరవై సర్వే నంబర్ల పొలాలను పరిశీలించామని తెలిపారు. పరిశీలనలో తెలిన విషయాలను వివరిస్తూ వరి పంటలు ప్రాథమిక దశలో ఉన్నాయని, నాట్లు వేయడం జరిగిందన్నారు. వర్షాభావ పరిస్థితి వల్ల వర్షాధార పంట అయిన పత్తి పంటలో పెరుగుదల లేద న్నారు. ఈ పరిస్థితులలో రైతులు నిరాశ చెంద వద్దని, సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని, తద్వారా పంటలను కాపాడుకోవచ్చని సూచించారు. వర్షాలు పడే సూచనలు ఉన్న దృష్ట్యా రైతులు నిరాశకు లోను కాకూడదని, వర్షాలు బాగా కురుస్తాయని, పంటలు బాగా పండుతాయని అన్న ఆశతో ఉందామని రైతులకు సాంత్వన నిచ్చారు.

మా పదవీకాలంలో సహకరించిన వారికి ధన్యవాదాలు



నవతెలంగాణ-పాపన్నపేట

ఐదు సంవత్సరాల కాలములో మాకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు అని, ఎంపీపీ చందనారెడ్డి అన్నారు. బుధవారం ఎంపీపీ కార్యక్రమంలో జరిగిన వీడుకోలు సమావేశంలో ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఎంపీటీసీలు సర్పంచులు. నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఏడుపాయల ఈవోగా కృష్ణ ప్రసాద్



నవతెలంగాణ-పాపన్నపేట

ఏడుపాయల ఈవోగా కృష్ణ ప్రసాద్ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏడుపాయల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఆయనకు ఏడుపాయల చైర్మన్ బాలా గౌడ్, శాలువా కప్పి సన్మానించారు. ఏడుపాయల దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మెదక్ కలెక్టరేట్ వెళ్లి కలెక్టర్‌ను మర్యాదపూరం కలిసి వచ్చారు. ఆలయ సిబ్బంది ఉన్నారు.

సేవా కార్యక్రమాల్లో రెడ్ క్రాస్

- రాష్ట్రంలో మూడు ఆసుపత్రులు, రక్తనిధి కేంద్రాలు
- రాష్ట్రములో 57 మంది రెడ్ క్రాస్ సభ్యులు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌ను కలిసిన రెడ్ క్రాస్
- రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్రా




నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

ప్రజలకు సేవా కార్యక్రమాలలో రెడ్ క్రాస్ ముందంజ ఉందని, మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్, అజయ్ మిశ్రా, సభ్యులు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌తో సమావేశం అయ్యారు. రెడ్ క్రాస్ కార్యకలాపాలపై, రెడ్ క్రాస్ చైర్మన్ జిల్లా కలెక్టర్‌తో చర్చించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్రా మాట్లాడుతూ, సేవా కార్యక్రమాల్లో రెడ్ క్రాస్ సంస్థ ముందు వరసలో ఉందని ప్రస్తుతం 57 వేల సభ్యులున్న రెడ్ క్రాస్ బీద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. జిల్లా కమిటీతో ప్రత్యేక సమావేశమై భవిష్యత్తులో చేపట్టాల్సిన సేవా కార్యక్రమాలపైన విస్తృత చర్చ జరిపారు. ఉచిత వైద్య సదుపాయంపై ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మూడు ఆసుపత్రులు, 8 రక్త నిధి కేంద్రాలు, 157 మంది సిబ్బందితో నడుస్తున్నాయన్నారు. తల సేమియా రోగులకు ఆరోగ్యశ్రీ రెడ్ క్రాస్ ఉచిత పరీక్షలు చేసి, మందులను అందజేయటమే కాక భోజన వసతి కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వపరంగా కొంత ఆర్థిక సాయం అందుతున్నా, మరింతగా నిధులు సమకూరిస్తే ఆసుపత్రుల సంఖ్య పెంచి బీద రోగులకు మరింత వైద్యం ఉచితంగా అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ లైన్స్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర మేనేజ్మెంట్ సభ్యులు సింగం శ్రీనివాస్ రావు, యాదగిరి, డిజి శ్రీనివాస్ శర్మ, కైలాసం, దామోదర్ రావు, మద్దెల సత్యనారాయణ, శేష చారి, ప్రభు రెడ్డి సుజాత, భాగ్యరేఖలు పాల్గొన్నారు.

బ్యాంకులు వచ్చే సంవత్సరం పూర్తి లక్ష్యాలు సాధించాలి

- బ్యాంక్ అధికారులతో సమావేశమైన జిల్లా కలెక్టర్





నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

ప్రాధాన్యతా రంగానికి బ్యాంకులు వచ్చే సంవత్సరం పూర్తి లక్ష్యాలు సాధించడానికి, చిత్తశుద్ధితో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టర్ సమావేశాలలో బ్యాంకు లింకేజీకి ఉన్న ప్రభుత్వ పథకాలపై బ్యాంకు కంట్రోలర్స్, సంబంధిత శాఖల అధికారో డీఎల్-ఆర్సి సమావేశం నిర్వహించారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి 5,351 కోట్ల రూపాయలతో జిల్లా వార్షిక రుణప్రణాళికను నిర్ణయిస్తూ, జిల్లా వార్షిక రుణప్రణాళికను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రూ.5,351 కోట్లతో వార్షిక రుణప్రణాళిక విడుదల చేస్తూ దానిలో ప్రాధాన్యత రంగానికి అత్యధికంగా రూ.4,550 కోట్లు, అప్రాధాన్యతా రంగానికి 802 కోట్ల రూపాయలను కేటాయించారు. ప్రాధాన్యత రంగాలైన వ్యవసాయ రంగానికి 3,166 కోట్లు కేటాయించగా వ్యాపార రంగానికి 1250 కోట్లు, విద్యా రుణాలకు, గృహ నిర్మాణానికి రూ.133 కోట్లుగా ప్రణాళిక సిద్ధం చేసి బ్యాంకుల వారీగా లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందన్నారు. వార్షిక రుణప్రణాళికలో అత్యధిక భాగం ప్రాధాన్యత రంగాలైన వ్యవసాయానికి కేటాయించడం జరిగిందని, సకాలంలో అర్హులైన రైతులందరికీ పంట రుణాలను అందించేలా బ్యాంకర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. లబ్ధిదారుల నుంచి బ్యాంకు రుణాల రికవరీ శాతం పెరిగితే అనుకున్న లక్ష్యాలను సాధ్యమైనంత తొందరలో పూర్తి చేయవచ్చని తెలిపారు. బ్యాంకులు గత సంవత్సరం టార్గెట్‌లో పంట రుణాలను అందించి నిర్దేశిత లక్ష్యాలో 76.06 సాధించడం, వంద శాతం లక్ష్యాన్ని సాధించడానికి కష్టపడే తత్వం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలలో బ్యాంకు లింకేజీ ఉన్న వాటిలో పెండింగ్లో ఉన్న వాటిని వెంటనే గ్రౌండ్ చేయాలని బ్యాంకర్స్‌ని ఆదేశించారు. లీడ్ బ్యాంకు మేనేజర్ పి నరసింహమూర్తి వివిధ బ్యాంకుల ద్వారా నిర్దేశించిన, లక్ష్యాలు వాటి కనుగుణంగా సాధించిన ప్రగతి గురించి వివరించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో డిఆర్ డిఓపిడి శ్రీనివాసరావు, డిడియం నాబార్డ్ కృష్ణ తేజ, ఆర్బిఐ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పల్లవి, ఎస్బిఐ ఏ.జీఎం అరుణ్ జ్యోతి, యబీఐ నుంచి వీర రాఘవ, ఏపీ.జీవీబీ ఉదయ్ కిరణ్ కంట్రోలర్స్, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అందుబాటులో ఉండి సేవలు చేయాలి



నవతెలంగాణ-టేక్మాల్

ప్రభుత్వ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేయాలని మండల పరిషత్ అధికారి చింత స్వప్న అన్నారు. అధికారులు అందుబాటులో లేకపోవడంతో గర్భిణీలు ఇబ్బందులకు గురవుతున్నారని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని మండల సర్వసభ్య సమావేశంలో వైద్యాధికారిపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. టేక్మాల్ ఆశవర్కర్లు గర్భిణీలకు అందుబాటులో లేకపోవడంతో గర్భిణీలు ఇబ్బందులు పాలవుతున్నారని, జిల్లా కో ఆప్షన్ మెంబర్ యూసుఫ్, ఎంపీపీ స్వప్న మండల వైద్యాధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన టేక్మాల్ ఎంపీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి అధ్యక్షతన ఎంపీపీ స్వప్న నిర్వహించారు. వర్షాకాలం ప్రారంభం అయినందున ప్రజలకు సీజన్ వ్యాధులు సోకాకుండా గ్రామాల్లో అవగాహన కల్పిస్తూ నిత్యం గ్రామాల్లో ఉండాలి, వైద్యాధికారికి తెలిపారు. తంపులూర్ గ్రామంలో వ్యవసాయ క్షేత్రాలలో స్తంబాలు వంగి, విరిగి ఉన్నాయని అవిటిని సరిచేసి కొత్తయి పునరుద్దరణ చేయాలని, విద్యుత్ శాఖ ఎఇ బానుప్రకాష్‌ను జెడ్పిటీసీ సరోజ కోరారు. సాయంత్రం సమయంలో గాలి వచ్చిందంటే కరెంట్ పోతుంది, గతంలో ఎన్నాడు లేనివిధంగా కరెంట్ పోవడం ఏమిటని, అధికారుల నిర్లక్ష్యమా అని జిల్లా కో అప్షన్ సభ్యులు యూసుఫ్ ఎఇ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో చెరువులలోకి నీరు వస్తుంది కనుక మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలి. ఇర్గషన్ ఎఇకి ఎంపీపీ ఆదేశించింది. పదవి కాలం పూర్తి అయిపోయిందని అధికారులు పనులు చేయకపోతే పై అధికారులకు పిర్యాదు చేస్తామని ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉన్నాడని సభ్యులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, ఎంపిడిఓ రియాజోదిన్ వైస్ ఎంపిపి మంజుల, మండల కో అప్షన్ సభ్యులు మజర్, ఎంపిటిసిలు వాణి, లచ్చమ్మ, నారాయణ రెడ్డి, సురేందర్ రెడ్డి, మోహన్ మాజీ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షురాలు శ్వేత రెడ్డి, లచ్చగౌడ్, సంగయ్య, అధికారులు రాంప్రసాద, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయవైద్యుల దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-మనోహరాబాద్

మండల కేంద్రంలోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా డాక్టర్స్ డే దినోత్సవ వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ప్రఖ్యాత వైద్యుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ వారసత్వాన్ని పురస్కరించుకుని భారతదేశం ప్రతి సంవత్సరం జూలై 1వ తేదీన జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటుందని. ఈ సందర్భంగా కరోనా సమయంలో ప్రాణాలను లెక్కచేయకుండా, వైద్యులు అందించిన సేవలను, సమాజంలో వారి ప్రాధాన్యతను గుర్తుచేసుకుంటూ వైద్యులను జి.యం.ఆర్ సంస్థ వారు సన్మానించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకట రమణ, మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ ఇస్తారన్న బాధల నుంచి, విపత్తుల నుంచి ప్రాణాన్ని కాపాడే ప్రత్యక్ష దైవాలే డాక్టర్లు అని, కరోనా సహా అన్ని ఆరోగ్య విపత్తుల కాలంలో వైద్యుల సేవలు త్యాగపూరితమైనవని అన్నారు. కరోనాను ఎదుర్కనే క్రమంలో తమ ప్రాణాలను కూడా ఫణంగా పెట్టి రోగులకు సేవలందించిన ప్రతి డాక్టర్‌కు, వారికి సహకరిస్తున్న కుటుంబ సభ్యులకు. పేరు పేరునా అభినందించడం జరిగినది. జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి యొక్క కుల, మత, ధనిక, పేద అని బేధం లేకుండా అందరూ ఒక్కటే భావనతో ప్రాణాలు కాపాడేందుకు నిర్విరామంగా కృషిచేసే వైద్యులు దైవంతో సమానమన్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వికాస్ మాట్లాడుతూ మనోహరబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది. సేవలు గుర్తించి వారిని డాక్టర్స్ డే సందర్భంగా సన్మానించిన జి.యం.అర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. జి.యం.ఆర్ పోచంపల్లి హైవేస్ సిబ్బంది వెంకటరమణ, లక్ష్మణ్ రావు, డాక్టర్ వికాస్, డాక్టర్ జ్యోష్ణ దేవి, వైద్య సిబ్బంది, ఫౌండేషన్ ఇంచార్జ్ శ్రీనివాస్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పదవులు శాశ్వతం కాదు చేసిన సేవలే శాశ్వతం



నవతెలంగాణ-కొల్చారం

పదవులు శాశ్వతం కాదని, చేసిన సేవలే శాశ్వతకాలంగా గుర్తింపునిస్తాయని, నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం కొల్చారంలో ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ, కో ఆప్షన్ సభ్యుల పదవీ కాలం ముగిసిన సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి హాజరై ప్రజాప్రతినిధులను శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో ఉన్నప్పుడు పదవులు శాశ్వతం కాదని ప్రజలకు చేసిన సేవలే శాశ్వతంగా గుర్తింపునిస్తాయని తెలిపారు. అలాగే ప్రతి మహిళా విజయం వెనుకాల భర్త, కుటుంబ సభ్యుల సహకారం ఎంతో ఉందని తెలిపారు. అదేవిధంగా మాజీ సీఎం కేసీఆర్ సహకారంతో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు రాజకీయంగా లభించిందని గుర్తుచేశారు. ప్రస్తుత రాజకీయాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా కొనసాగడం బాదాకరమన్నారు. మండల అభివృద్ధికి ఎంపీపీ కోరబోయిన మంజుల కాశీనాథ్, జడ్పీటీసీ మేఘాల సంతోష్ కుమార్‌లు కలిసికట్టుగా ఉంటూ ఎంతో అభివృద్ధి పనులు చేపట్టారని వారిని ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం పదవీకాలం ముగిసిన ఎంపీటీసీలను, కో ఆప్షన్ సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాలు ఉదయ వేమారెడ్డి, ఎంపీటీసీలు పల్వంచ అరుణ కృష్ణాగౌడ్, సాయిని భాగ్యలక్ష్మి సిద్దిరాములు, సామల మమతా యాదగిరి, గోకని మాధవి రాజాగౌడ్, ఆరట్ల ఎల్లయ్య, కవిత, డిప్యూటీ తహశీల్దార్ నాగవర్ధన్, ఏపీవో మహిపాల్ రెడ్డి, మండల యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు, మాజీ సర్పంచ్ తిరునగరి గోదావరి, ఏడుపాయల మాజీ డైరెక్టర్ యాదాగౌడ్, రవితేజ రెడ్డి, ఎంపీడీవో లక్ష్మీ నరసింహులు పాల్గొన్నారు.

ఎంపీటీసీల ఆత్మీయ వీడ్కోలు సమావేశం



నవతెలంగాణ-వెల్దుర్తి

పదవితో సంబంధం లేకుండా ప్రజాసేవ చేసేందుకే రాజకీయ నాయకులు ముందుకు రావాలని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజు రెడ్డి అన్నారు. వెల్దుర్తి మండల కేంద్రంలో బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన, ఎంపీటీసీల ఆత్మీయ వేడుకల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ హనుమన్న గారి స్వరూప నరేందర్ రెడ్డికి, వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, ఎంపీటీసీ సభ్యులకు శాల్వలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పాటు ప్రజలకు సేవలు అందించిన ప్రజాప్రతినిధులను అభినందించారు. ప్రజల సమస్యల కోసం గ్రామాల అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు కృషి చేయాలని రాజకీయాలు పదవులకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి మాట్లాడారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రజానీకానికి సేవ చేయడానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్య క్షుడు మహేష్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, తలా రి మల్లేష్, అన్వేష్ సోమన్న, నరేందర్ రెడ్డి, శేష సాయి రెడ్డి, శివంపేట మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు.

మండల ప్రాదేశిక సభ్యులకు వీడ్కోలు సమావేశం



నవతెలంగాణ-చేగుంట

మండల ప్రజా పరిషత్ చేగుంట గౌరవ మండల పరిషత్ ప్రాదేశిక సభ్యుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం చేగుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, బుధవారం నిర్వహించారు. ఎంపీడీవో చిన్నారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వీడ్కోలు సమావేశంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుంచి ఇప్పటివరకు ప్రజలకు అనేక రకాల సేవలు చేశామని, వివిధ రకాల అభివృద్ధి పనులు చేయించామని, మా పదవి కాలంలో మేము చేసిన కృషినీ గుర్తు చేసుకున్నారు. పదవి కాల సమయంలో అధికారులను పంచాయతీ కార్యదర్శులను ఎవరినైనా ఇబ్బంది పెట్టినచో మమ్మల్ని తప్పు పట్టకూడదని, మండల ప్రాదేశిక సభ్యులు కోరారు. మండలంలో 10 ప్రాదేశిక సభ్యులతో పాటు మండల కో ఆప్షన్ సభ్యుల పదవి కాలం ముగిసింది. ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీ, మండల-కో ఆప్షన్ సభ్యులను ఎంపీడీవో చిన్నారెడ్డి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అయిదు సంవత్సరాల పాటు ప్రజాప్రతినిధులుగా ప్రజల కోసం పనిచేసి, పదవీకాలం పూర్తి చేసుకున్న వారి సేవలకు గుర్తింపుగా సన్మానం చేసి మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, ఎంపీపీ మున్నూరు రామచంద్రం, ఎంపీడీవో చిన్నారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ అలీ, అసిస్టెంట్ శ్రీశైలం, జూనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, ఎంపీటీసీలు పోతాన్ పల్లి ధర్మావత్ రమేష్ చంద్ర నాయక్, బి కొండాపూర్ గూటం నవీన్ కుమార్, గొల్లపల్లి బింగి గణేష్, చేగుంట అయిత వెంకట్ లక్ష్మి రఘురాములు, మండల్ కో-అప్షన్ మెంబెర్, వడియారం లక్ష్మి బక్కి లక్ష్మీ రమేష్, రెడ్డిపల్లి శంభుని రవి, రుక్మాపూర్ గాండ్ల లత ఆనందం, ఇబ్రహీంపూర్ బెదరబోయిన భాగ్య నాగభూషణం, చిన్న శివనూర్ మెదక్ శ్రీనివాస్, మక్కరాజుపేట బండి కవిత విశ్వేశ్వర్, అనంతసాగర్ మెండే శోభ ఫిరంగి, ఏపిఎం లక్ష్మీనర్సమ్మ, మండల వైద్యాధికారి అనిల్ కుమార్, ఏఎన్ఎం అనురాధ, మండల ప్రభుత్వ అధికారులు, గ్రామ పంచాయతీ సెక్రటరీలు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌పై పాఠశాలలో అవగాహన కార్యక్రమం



నవతెలంగాణ-తూప్రాన్

పాఠశాలల్లో డ్రగ్స్ పై అవగాహన సదస్సు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించిన, తూప్రాన్ ఆర్డీవో జయచంద్రా రెడ్డి, ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు డ్రగ్స్ అవగాహన కార్యక్రమంలో భాగంగా రెండవ రోజున తూప్రాన్ మండల పరిధిలోని పోతరాజు పల్లి గల మహాత్మా జ్యోతిబాపూలే బాలికల బీసీ వెల్ఫేర్ (వెల్దుర్తి) పాఠశాలలో విద్యార్థినీలకు, ఉపాధ్యాయ బృందానికి వేరు వేరుగా సమావేశపరిచి డ్రగ్స్, గంజాయి వంటి మత్తు వ్యసనాలపై యువత, వారి తల్లితండ్రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేసి, యువత డ్రగ్స్‌కు అలవాటు కాకుండా, దానిని మనకు మనముగా నిలువరించడానికి, తూప్రాన్ ఆర్డీవో ఎం.జయచంద్రారెడ్డి పలు సూచనలు చేశారు. మాదకద్రవ్యాలు మానవ మనుగడను దెబ్బతిస్తాయి. ఈ మధ్య యుక్త వయసులోని స్కూల్, కాలేజీలో విద్యార్థి యువత డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండావారి కెరీర్ పై దృష్టి పెట్టాల్సిందని సూచించగా పిల్లలు, ఉపాధ్యాయ బృందం నుండి మంచి స్పందన రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన, సవుడ సత్యవ్వ బుధవారం మృతి చెందడంతో రాంపూర్ గ్రామానికి చెందిన కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్, బుధవారం ఆమె కుటుంబాన్ని పరామర్శించి దహన సంస్కారాల నిమిత్తం రూ.5000లు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేశారు. ఆయన మాట్లాడుతూ వారి కుటుంబం పేదరికంతో ఉన్నందున ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీ పర్స గౌడు, పెద్ద కన్న అంజయ్య గౌడ్, వై శ్రీనివాస్ గౌడ్, వై శర్వా గౌడ్, పి బాలరాజ్, ఎస్ శ్రీనివాస్, బీ అంక గౌడ్, ఎస్ యాదగిరి, కేశాల యాదగిరి, కె.భాస్కర్, పీ రాజు తదితరులు పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

సైబర్ జాగృతి దివస్ సందర్భంగా పెద్దశంకరంపేట మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ క్రైమ్ అవేర్నెస్ కార్యక్రమమును బుధవారం నిర్వహించారు. ఎస్ఐ శంకర్ మాట్లాడరు. సైబర్ క్రైమ్ ఏ విధంగా జరుగుతున్నది వాటి నుంచి ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అన్న వాటి గురించి తెలియజేయడం జరిగినది. ఓటిపి ఫ్రాన్స్, ఫ్రాడ్ లింక్స్, క్రెడిట్ కార్డ్ ఫ్రాడ్స్ లాంటి సైబర్ క్రైమ్స్ గురించి తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది శంకరంపేట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



నవతెలంగాణ-నర్సాపూర్

నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతు భరత్ రామ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని నర్సాపూర్ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కమలాద్రికి బీజేవైఎం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భరత్ రామ్ మాట్లాడుతూ గ్రూప్ 2, గ్రూప్ 3 నోటిఫికేషన్‌లో అదనంగా పోస్టులు పెంచాలన్నారు. 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలని, ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను వాయిదా వేసి నూతన తేదీని ప్రకటించాలన్నారు. అన్ని నియమకాలలో మహిళా అభ్యర్థులకు 33 శాతం రిజర్వేషన్ కేటాయించాలని ఆయన కోరారు. పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న జీవో నెంబర్ 46ను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, పండరి, అజయ్ సింగ్, రాజు, విజయ్, రాజు పాల్గొన్నారు

నవతెలంగాణ
సిద్దిపేట
4
గురువారం | 04 జూలై 2024 | www.navatelangana.com

దిగుబడి వచ్చే పంటలపై దృష్టి సారించాలి




- దీఆర్డీఓ జయదేవ్ ఆర్య

నవతెలంగాణ -నంగునూరు

తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వచ్చే పంటలపై దృష్టి పెట్టాలని డీఆర్డీఓ జయదేవ్ ఆర్య సూచించారు. బుధవారం నంగునూరు మండల కేంద్రంలో హార్టికల్చర్ విభాగంలో ఆయిల్ ఫామ్, మామిడి తోటల పెంపకానికి పరిశీలించారు.రైతులు వల్లపురెడ్డి సంతోష్ రెడ్డి, త్రివేణిలతో డీఆర్డీఓ మాట్లాడారు.ఎన్ఆర్ఈజీఎస్ పనులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అంతకు ముందు గ్రామ పంచాయతీ కార్యదర్శి వీ.చంద్రకళ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీఓ ప్రభాకర్ రావు, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, ఐకేపీ ఏపీఎం పంగ లింగం, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్‌లు శ్రీనివాస్, కొండల్ రెడ్డి, కనకరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ దేవులపల్లి నర్సింగరావు , కారోబార్ బీనబోయిన అశోక్ కుమార్, ఈజీఎస్, ఐకేపీ, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళ గురుకులంలో స్పాట్ అడ్మిషన్స్



నవతెలంగాణ-వర్గల్

మండలకేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే మహిళ గురుకులంలో డిగ్రీలోని బీఏ, బీకాం, బీఎస్సీ, కోర్సులో ఉన్నటువంటి ఖాళీలకు స్పాట్ అడ్మిషన్లు జరగనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ భాసర్కర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జులై 4వ తేదీ నుంచి 8వ తేదీ వరకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రిజర్వేషన్లు ప్రకారం ప్రవేశాలు ఉంటాయని, విద్యార్థుల మెరిట్ ఆధారంగా ప్రవేశం పొందుతారని సూచించారు. జులై 10వ తేదీన ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో పాటు 3 జిరాక్స్ పత్రాలు తీసుకురావాలని, సీటు వచ్చినవారు రూ. 2425, రుసుము చెల్లించి క్లాసులు హాజరు కావచ్చని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఐఎంఏ భవనం ప్రారంభం



- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లో నూతనంగా నిర్మించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనం బుదవారం ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఐఎంఏ రాష్ట్ర సెక్రటరీ డాక్టర్ విజయ్ రావు, ట్రెజరర్ డాక్టర్ రాజేంద్ర కుమార్ యాదవ్, గజ్వేల్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ లింగం, చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదవరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు డాక్టర్స్ చేస్తున్న సేవలు మరువలేనివి అని గజ్వేల్ మెడికల్ అసోసియేషన్ భవనం ప్రారంభం కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని డాక్టర్లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురోహితులు రాజశేఖర శర్మ, ఐఎంఏ గజ్వేల్ సెక్రటరీ డాక్టర్ మహిపాల్, ట్రెజరర్ డాక్టర్ సుజాత, సీనియర్ డాక్టర్ నరేష్ బాబు, డాక్టర్ పెంటా చారి, డాక్టర్ మల్లయ్య, డాక్టర్ నాగమున్నయ్య, డాక్టర్ కుమార స్వామి, డాక్టర్ శ్రీధర్, సీనియర్ డాక్టర్లు, జూనియర్ డాక్టర్లు మహిళా డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ నాయకత్వంలో పార్టీ బలోపేతం



- బీఆర్ఎస్ నేత నర్సింగరావు

నవతెలంగాణ- గజ్వేల్

కేసీఆర్ నాయకత్వంలో సిద్దిపేట జిల్లాలో భారత రాష్ట్ర సమితి పార్టీని మరింత బలోపేతం చేస్తామని ఆ పార్టీ సీనియర్ నాయకులు కే నర్సింగరావు అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పార్టీని వీడిపోతున్నారని కార్యకర్తలు నాయకులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో మళ్లీ భారత రాష్ట్ర సమితి అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్, హరీశ్ రావు నాయకత్వంలో గజ్వేల్ నియోజకవర్గంలో పార్టీని పటిష్టంగా చేస్తామని ఆయన అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో గజ్వేల్ నియోజకవర్గంలో సుమారు 19 మెజార్టీ పార్లమెంటు అభ్యర్థికి దక్కిందని ఆయన గుర్తు చేశారు. దీని దృష్టిలో పెట్టుకొని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ఇతర రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేశారని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు గుర్తు లేనట్లు ఉందని ఆయన పేర్కొన్నారు. పెన్షన్, యువతకు నిరుద్యోగ భృతి, మహిళలకు రూ.2500 ఇవ్వలేదన్నారు. గ్యాస్, విద్యుత్ పథకాలు కొందరికే అమలు అవుతున్నాయని పార్లమెంటు ఎన్నికల సందర్భంగా నిలిపివేసినప్పటికీ తిరిగి వెబ్సైటును ప్రభుత్వం ఇంకా ఓపెన్ చేయలేదు అన్నారు. మిగతా వారికి విద్యుత్, గ్యాస్ పథకం వర్తించడం లేదన్నారు. అనేక మంది పెట్టుకున్న దరఖాస్తులు ఆన్లైన్లో ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం వెంటనే వెబ్సైటును ఓపెన్ చేసి ఉంచినట్లయితే అధికారులు వాటిని క్రోడీకరిస్తారని ఆయన చెప్పారు. అంతేకాకుండా రైతులకు రుణమాఫీ వెంటనే చేయాలని, రైతు భరోసా ఇవ్వాలని ఆయన కోరారు.

రెడ్ కలర్ డే సెలబ్రేషన్స్



నవతెలంగాణ-సిద్దిపేట

స్థానిక కాకతీయ టెక్నో హైస్కూల్లో బుధవారం రెడ్ కలర్ డే సెలబ్రేషన్స్ ప్రీ ప్రైమరీ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ట్రస్మా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గు మల్లారెడ్డి మాట్లాడుతూ రెడ్ కలర్ సమాజంలో మార్పు కోరుతుందని, అందుకని ఇలాంటి రెడ్ కలర్ విద్యార్థులలోని విప్లవాత్మకమైన మార్పును తేవాలని ఆకాంక్షించారు. సమాజంలో రెడ్ కలర్‌కు ఎంతో ప్రాముఖ్యత ఉందని, అలాగే చిన్ననాటి నుంచి విద్యార్థులకు ప్రకృతిలోని రంగులను పరిచయం చేస్తూ, వాటి ప్రాధాన్యతను వివరించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చిన్నారి విద్యార్థులు రెడ్ కలర్ కు సంబంధించిన దుస్తులను ధరించి, వారికి ఇష్టమైన వివిధ రకాల వస్తువులను ప్రదర్శిస్తూ, నృత్యాలను చేస్తూ అలరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ప్రిన్సిపల్ కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐఐటీలో విద్యార్థి ప్రతిభ



నవతెలంగాణ- గజ్వేల్

బుధవారం విడుదలైన బాసర ఐఐటీ ఫలితాలలో గజ్వేల్ మండలం అహ్మదీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బొల్లు హాసిని ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుగుణాకర్ తెలిపారు. ఈ సందర్భంగా హాసినికి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతి ఫలితాలలో 10 జీపీఏ సాధించి బాసర ఐఐటీకి సెలక్ట్ అవడం సంతోషంగా ఉందన్నారు. అదే విదంగా చిన్నప్పటి నుంచి కష్టపడి చదివి గ్రామానికి పాఠశాలకు మంచి పేరు రావడం సంతోషంగా ఉందని విద్యార్థిని హాసిని అన్నారు. ఇందుకు సహకరించిన ఉపాధ్యాయ బృందానికి, నా కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెల్పుతున్నట్లు అన్నారు. పై చదువులలో బాగా రాణించి సమాజానికి సేవ చేయడంలో ముందుంటా అని తెలిపారు.

విద్యార్థులకు మెటీరియల్ వెంటనే ఇవ్వాలి



నవతెలంగాణ-సిద్దిపేట

బెస్ట్ అవలేబుల్ స్కూల్ లో లక్కీ డ్రాలో వచ్చిన దళిత విద్యార్థులకు జీవో ప్రకారం రావాల్సిన మెటీరియల్ వెంటనే ఇవ్వాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు జంజీరపు ఎల్లేష్, జనసేన సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి పవన్ లు విద్యాశాఖ అధికారులను కోరారు. బుధవారం వారు మాట్లాడుతూ గతంలో పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని, విద్యా హక్కు చట్ట ప్రకారం 25 శాతం విద్యార్థులకు ప్రైవేటు విద్యాసంస్థలలో అవకాశం కల్పించాలని కోరారు. లక్కీ డ్రా ద్వారా ప్రైవేట్ పాఠశాలల్లో చేరిన విద్యార్థులకు బుక్స్ , టై , బెల్ట్ , డైరీ, మెటీరియల్స్, దూర ప్రాంతాల వారికి బస్సు సౌకర్యం కల్పించాలని, లేదా హాస్టల్ వసతి కల్పించాలని కోరారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా సిద్దిపేట అధ్యక్షులు పెర్క పరశురాములు, బీడీఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దెబ్బట ఆనంద్, బీడీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సడిమెల డేవిడ్, బి ఎఫ్‌టీయూ శివరాత్రి శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



- మున్సిపల్ చైర్మన్ రాజమౌళి.

నవతెలంగాణ- గజ్వేల్

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వర్షాకాలం అయినందున మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని మొత్తం 20 వార్డులో మురికి కాల్వలు శుభ్రం చేయాలని అదేవిధంగా వార్డులో చెత్తాచెదారం ఎక్కడ ఉన్నా తొలగించాలన్నారు. మట్టిరోడ్లపై ఇరుపక్కల పిచ్చి మొక్కలు ఇతర గడ్డి పెరిగినట్లయితే తొలగించాలన్నారు. శుభ్రంగా ఉంచాలని ఆయన సూచించారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది నిత్యం వార్డులో పర్యటించాలని ఆయన కోరారు. మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు వార్డులో ఉన్న సమస్యలను పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. గత ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులు కొన్ని మిగిలి ఉన్నాయని వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రింగ్ రోడ్డు, ఇంద్ర పార్క్, కోట మైసమ్మ రోడ్డు పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ఇంద్ర పార్క్ సుందరీకరణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని ఆయన అన్నారు. ఇంకా అనేక అభివృద్ధి పనులు పెండింగ్లో ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఆయన కోరారు.

బరువు, ఎత్తు మేళాను సమన్వయంతో విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి




నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

0 నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లల బరువు, ఎత్తు మేళాను సంబంధిత శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయము మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రౌత్ మేళ కార్యక్రమం పై మహిళా, శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ, గ్రామీణ అభివృద్ధి, వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలలో 0 నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ బరువు, ఎత్తు కొలిచే మేళాను సంబంధిత శాఖల సమన్వయంతో గ్రామ పంచాయతీకి ఒకటి చొప్పున నిర్వహించిన పిల్లల బరువు, ఎత్తును సక్రమంగా నమోదు చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ తరపున పంచాయతీ కార్యదర్శులు గ్రౌత్ మేళా పై గ్రామాలలో ప్రచారం నిర్వహించాలని, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, మహిళా సంఘాలు అవసరమైన సహకారం అందించాలని అన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు గ్రౌత్ మేళాను సందర్శించి మానిటర్ చేయాలని అన్నారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రాలలో సప్లమెంటరీ ఫీడింగ్ ప్రోగ్రాం ప్రకారం చిన్నారులకు బాలామృతం, గుడ్లు, పాలు తదితరాలు సరిగా అందేలా చూడాలని అదేవిధంగా ఇండ్లలో కూడా సరిగా తింటున్నది లేనిది పరిశీలించాలని అన్నారు. ప్రతినెల చిన్నారుల హెల్త్ మెజర్మెంట్ తీసుకున్నప్పుడు వైద్య శాఖ సిబ్బంది గుర్తించిన చిన్నారులను సిద్దిపేటలోని గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రిలో గల న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్‌కు పంపించాలని అన్నారు. మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, త్రాగునీరు సౌకర్యం లేని ప్రభుత్వ భవనాలు కలిగిన అంగన్వాడి కేంద్రాల్లో వాటి ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. వివిధ నిర్మాణ దశలలో ఉన్న అంగన్వాడి కేంద్రాల భవనాల నిర్మాణం పూర్తయ్యేందుకు కావలసిన అదనపు నిధుల కోసం ప్రతిపాదనలు పంపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, డీపీఓ దేవకిదేవి, డీఆర్డీఓ జయదేవ్ ఆర్యా, డీఎం అండ్ హెచ్ ఓ శ్రీనివాస్, మెప్మా పీడీ హనుమంత్ రెడ్డి, ఈఈ పంచాయతీ రాజ్, సీడీపీఓలు అంగన్వాడి సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

చేసిన సేవలు గుర్తింపునిస్తాయి

- ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు



నవతెలంగాణ-నంగునూరు

పదవి కాలంలో చేసిన సేవలు శాశ్వతంగా గుర్తింపునిస్తాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పేర్కొన్నారు. బుధవారం నంగునూరు మండలానికి చెందిన ఎంపీటీసీ సభ్యుల సన్మాన కార్యక్రమం సిద్దిపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవికి విరమణ కానీ ప్రజాసేవకు కాదన్నారు.ఐదు సంవత్సరాలుగా ఎంతో కష్టపడుతూ ప్రజలకు సేవ చేసే భాగ్యం మీకు కలిగిందని, పదవిలో ఉన్నప్పుడు ఊరికి ఎంత బాగా పని చేశామనేది శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. ముందు ముందు మీకు మరిన్ని మంచి అవకాశాలు రావాలని కోరుకుంటున్నానని తెలిపారు.అందరినీ కాపాడుకుంటానని, సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.పదవి ఉన్నా లేకపోయినా సమాన గౌరవం ఉంటుందని తెలిపారు.ప్రతి ఒక్కరూ ప్రజలలో ఉండి సేవ చేస్తే మళ్లీ మీరే గెలిచి ఉన్నత పదవులు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిపాలన మొద్దు నిద్రలో ఉందని ప్రాధాన్యత లేని పాలన ఉందని ఆరోపించారు. కొత్త ప్రభుత్వంలో ఇప్పటివరకు గ్రామపంచాయతీలకు ఒక రూపాయి నిధులు కూడా మంజూరు చేయలేదన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తడిసిన ఉమా, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీలు బెదురు తిరుపతి, కోల సునీత మహేందర్ గౌడ్, జాజల సుమలత చందు, ఏటి తులసి పరమేశ్వర్, నిమ్మ రవీందర్ రెడ్డి, శనిగరం బాబు, మండల కోఆప్షన్ సభ్యుడు రహీం పాషా, మార్కెట్ కమిటీ చైర్మన్లు ఎడ్ల సోమిరెడ్డి, సంగు పురేందర్ రైతు బంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు బద్దిపడగ కిష్టారెడ్డి, సోసైటి చైర్మన్ కోల రమేశ్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా అధికారుల వ్యవహారం

- హాజరుకాని ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

ఎంపీటీసీల పదవీకాలం ముగియడంతో సిద్దిపేట అర్బన్ మండలానికి సంబంధించి చివరి సర్వసభ్య సమావేశాన్ని బుధవారం సిద్దిపేట అర్బన్ మండల కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని అధికారులు సమాచారం ఇచ్చారు. కానీ 12 గంటల వరకు ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. ఇదేమిటని అధికారులను ప్రశ్నిస్తే ప్రజాప్రతినిధులు సన్మాన కార్యక్రమానికి వెళ్లారని బదులిచ్చారు. సమావేశం ఇక్కడైతే సన్మానం ఎక్కడ, అసలు సమావేశం ఉందా లేదా అని అక్కడికి వచ్చిన పలువురు అధికారులు చర్చించుకోవడం కనిపించింది. మధ్యాహ్నం ఒంటిగంటకు సమావేశం ప్రారంభమవుతుందని అధికారులు సమాచారం ఇచ్చారు మధ్యాహ్నం1:20 నిమిషాలకు కూడా సమావేశం ప్రారంభం కాలేదు. అధికారులు సమావేశ స్థలానికి చేరుకున్నప్పటికీ ప్రజా ప్రతినిధుల జాడ కనిపించలేదు. సమావేశాన్ని సమావేశం కార్యక్రమం కాకుండా సన్మాన కార్యక్రమంగా తూతూ మంత్రంగా నిర్వహించి అధికారులు చేతులు దులుపుకున్నారు.ఐదు సంవత్సరాలుగా ఇదే తంతు అర్బన్ సర్వసభ్య సమావేశం దాదాపు తూతూ మంత్రం గానే నిర్వహించిన సందర్భాలు ఉన్నాయి. ప్రజా సమస్యల పైన చర్చించాల్సిన అధికారులు ప్రజాప్రతినిధులు విమర్శలతోనే సరిపెట్టారు. పదవీకాలం పూర్తయ్యే వరకు కూడా సర్వసభ్య సమావేశాన్ని పూర్తిస్థాయిలో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన దాఖలాలు ఎక్కడా కనిపించలేదు అనే విమర్శలు కూడా ఉన్నాయి. ఐదు సంవత్సరాల పదవీకాలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు తూతూ మంత్రంగానే వ్యవహరించడం పట్ల పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ప్రజాప్రతినిధులైన భవిష్యత్తులో జరగబోయే సర్వసభ్య సమావేశాలను అధికారులైన సీరియస్‌గా తీసుకుంటారా లేదా వేచి చూడాల్సిందే కానరాని జెడ్పీటీసీ సిద్దిపేట అర్బన్ మండలానికి సంబంధించి జెడ్పీటీసీ పదవి అలంకారప్రాయంగానే మిగిలిపోయింది. జెడ్పీటీసీ ఉన్నప్పటికీ స్థానికంగా అందుబాటులో లేకపోవడం ఈ మధ్యకాలంలో ఏ సమావేశానికి కూడా హాజరు కాకపోవడం జరిగింది.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని విద్యాసంస్థలు బంద్

- ఏఐఎస్‌బీ ఉమ్మడి మెదక్ జిల్లా కన్వీనర్ కొండ ప్రశాంత్



నవతెలంగాణ-మిరుదొడ్డి

విద్యారంగంలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐఎస్‌బీ ఆధ్వర్యంలో జులై 4వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు బంద్ నాయకులు కొండా ప్రశాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన అవకతవకలపై జ్యూడిషల్ విచారణ జరిపి, నీట్ నెట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయాలనీ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రూ. 7100 కోట్ల బోధన రుసుములు, ఉపకార వేతనాల బకాయిలు చెల్లించి, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీని అరికట్టడంపై ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. విద్య హక్కు చట్టాన్ని అమలు చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్యను అందించాలని అన్నారు. రేషనలైజేషన్ పేరిట ప్రభుత్వ పాఠశాలలను మూసి వేయడం ఆపాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ యూనివర్సిటీలలో ఖాళీ ఉన్నవి. సీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలనీ అన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు లేనిచో రాష్ట్ర వ్యా ప్తంగా విద్యార్థులతో నిరసన ఆందోళన కార్యక్రమాలు చెప్పా డుతామని అయన కరఖాండిగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వానికి సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కుమార్, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

- కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలి
- జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్



నవతెలంగాణ-చేర్యాల

కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ పద్ధతిలో కొనసాగుతున్న మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేర్యాల పట్టణ కేంద్రంలో బుధవారం మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం సంతోష్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారిశుద్ధ్య కార్మికులకు చెల్లిస్తున్నట్లుగా రూ.21వేల వేతనాన్ని తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్ పే తదితర పద్ధతుల్లో ఉద్యోగులు, కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. పట్టణం, నగరాలలో ప్రజల ఆరోగ్యం పట్ల నిరంతరం శ్రమిస్తున్నా మున్సిపల్ సిబ్బంది అడుగడుగునా వివక్షతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.60 ని విడుదల చేసి కేటగిరీల వారీగా వేతనాలను రూ.15 వేల 600, రూ.19 వేల 600లను రూ.22 వేల 750 లుగా నిర్ణయించిందన్నారు. వాటిని అమలు చేయాలని, పెరిగిన నిత్యవసర ధరలతో పోలిస్తే కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని కోరారు.పీఎఫ్, ఈఎస్ఐ కల్పించాలన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఇన్సూరెన్స్ సౌకర్యం రూ.5 లక్షలు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు. కార్మికుడు మరణిస్తే దహన సంస్కారాలకు కోసం రూ.30 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని, లేని యెడల కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి ఇప్పకాయల శోభ, జిల్లా కమిటీ సభ్యుడు రాళ్ల బండి భాస్కర్, యూనియన్ నాయకులు యాదయ్య, వెంకటేష్, మున్సిపల్ వర్కర్లు పాల్గొన్నారు.

నేడు కేజీ టు పీజీ విద్యాసంస్థలు బంద్

- నీట్ యూజీ విద్యార్థులకు న్యాయం చేయాలి
- విద్యార్థి సంఘాల నాయకులు



నవతెలంగాణ-సిద్దిపేట

నీట్ పేపర్ లీకేజి, విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ గురువారం దేశవ్యాప్తంగా కేజీ టు పీజీ దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్టు వివిధ విద్యార్థి, యువజన సంఘాల నాయకులు తెలిపారు. బుధవారం బంద్ విజయవంతం కోరుతూ ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘ బాధ్యులను కలసి బంద్‌కు సహకరించాలని వినతి పత్రం అందించారు. అనంతరం పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంజిత్ రెడ్డి, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వీ.శ్రీకాంత్, ఏబీపీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు మన్నె కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు అజ్మత్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ రూ. లక్షలకు నీట్ పరీక్ష పత్రాలు లీకేజి చేసి ఇరవై నాలుగు లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ఎన్టీఏ చెలగాటం ఆడిందని, దేశవ్యాప్త ఆందోళనలు జరుగుతున్నప్పటికీ దేశ ప్రధాని ఇప్పటి వరకు స్పందించ లేదని మండిపడ్డారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో సుమారు డెబ్బై పరీక్ష, ప్రవేశ పరీక్షల పేపర్స్ లీకేజీ అయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పరీక్ష నిర్వహణలో విఫలం చెందిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు, విద్యార్థులకు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. నీట్ నిర్వహణంలో వివాదాలు నిత్యం జరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులు కోరుతున్నట్లు నీట్ పరీక్షను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలని, కోచింగ్ సెంటర్లు పేరుతో, కన్సల్టెన్సీల పేరుతో పేపర్ లికేజీలు చేస్తున్న నీట్ కోచింగ్ సెంటర్ల అనుమతులు రద్దు చేసి, పేపర్ లీకేజీకి పాల్పడిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేసి, నీట్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జులై 4న జరిగే దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు ప్రైవేట్ విద్య సంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు స్వచ్ఛందంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకులు ప్రసన్న కుమార్, కొండం సంజీవ్, ర్యాషద్, అభి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త న్యాయ చట్టాలపై ప్రజలకు అవగాహన అవసరం



నవతెలంగాణ-సిద్దిపేట

భారత ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త న్యాయ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని న్యాయవాద పరిషద్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది ప్రదీప్ కుమార్, జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డిలు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం వారు మాట్లాడుతూ ఈ నెల 1వ తేదీ నుంచి కొత్త క్రిమినల్ చట్టాలు అమల్లోకి వస్తుండటంతో, బ్రిటిష్ కాలం నాటి చట్టాలకు తెరపడిందని అన్నారు. భారత న్యాయ వ్యవస్థలో మూడు కొత్త నేర చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం, భారత శిక్షా స్మృతి (ఐపీసీ), కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్(సీఆర్‌పీసీ), భారత సాక్ష్యాధార చట్టాలను ఇప్పుడు ఉన్న పరిస్థితులకు తగ్గట్టుగా మార్చారని అన్నారు. కొత్త చట్టాలలో జీరో ఎఫ్ఐఆర్, ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు ఎస్ఎంఎస్ పద్ధతిలో సమాన్లు జారీ చేసే అవకాశం ఉంటుందని, పెద్ద నేరాలకు సంబంధించిన క్రైమ్ సీన్లను తప్పనిసరి వీడియోల్లో చిత్రికరించడం వంటి కొత్త రూల్స్ న్యాయ వ్యవస్థలోకి వచ్చాయని అన్నారు. మైనర్‌పై సామూహిక అత్యాచారానికి మరణశిక్ష లేదా జీవిత ఖైదు విధించేలా నిబంధనను తీసుకొచ్చిందని అన్నారు. కొత్త చట్టాల ప్రకారం ఫిర్యాదుల నుంచి నోటీసులు ఇచ్చే అంశం పూర్తిగా అన్నీ ఆన్‌లైన్‌లో జరగనున్నాయని, పోలీసు స్టేషన్‌కు వెళ్లే పని లేకుండా ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ద్వారా కంప్లైంట్ చేసే అవకాశం ఉందని అన్నారు. ఎస్ఎంఎస్ ద్వారా కూడా సమాన్లు పంపించే అవకాశం ఉందని, పరిధితో సంబంధం లేకుండా ఏ పోలీస్ స్టేషన్‌లో అయినా ఎఫ్ఐఆర్ నమోదు చేసే జీరో ఎఫ్ఐఆర్ విధానం కూడా అమల్లోకి తీసుకొచ్చిందని తెలిపారు. అరెస్టైన వ్యక్తి కుటుంబానికి, స్నేహితులకు సమాచారాన్ని పంచుకునే వీలు కల్పించడంతో పాటు, వివరాలను పోలీస్ స్టేషన్లలో ప్రదర్శిస్తారించే ఛాన్స్ ఈ కొత్త చట్టాల్లో పొందుపర్చారని తెలిపారు. ప్రభుత్వమే ప్రజలకు అవగాహన శిబిరాలు ప్రతి గ్రామాల్లో, ఆఫీసులలో నిర్వహించి, వారిని చైతన్య పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

గొర్రెల మందపై కుక్కల దాడి

15 గొర్రెలు మృతి



నవ తెలంగాణ-కొండపాక

కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన గొర్రెల కాపరి గుర్రాల యాదయ్య గొర్రెలను, మేకలను కాసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం అర్ధరాత్రి గొర్రెల మందపై కుక్కలు దాడి చేశాయి. దాంతో 15 గొర్రెలు మృతి చెందగా మరికొన్ని గొర్రెలు, మేకలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న యాదవ సంఘం నాయకులు అక్కడికి చేరుకొని పరిశీలించారు. వాటిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న యాదయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బీఆర్ఎస్ అధ్యక్షుడు నూనె కుమార్ కోరారు.

70 కుక్కల హత్యపై సీపీకి ఫిర్యాదు చేసిన వీధి జంతు సంరక్షణ సంస్థ

నవతెలంగాణ-సిద్దిపేట

70 కుక్కల హత్యపై సీపీ అనురాధకు ఫిర్యాదు చేసినట్లు వీధి జంతువుల సంరక్షణ సంస్థ హైదారాబాద్ ప్రతినిధులు ఎదులాపురం గౌతమ్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ దుబ్బాక మున్సిపాలిటీలో లచ్చపేట వార్డు/గ్రామంలో ఇటీవల భారీ ఎత్తున వీధి కుక్కలను అతి దారుణంగా చంపేశారని, ఈ వార్త పెద్ద ఎత్తున సామాజిక మాధ్యమాలలో వైరల్ అయిందన్నారు. సీపీని కలిసి చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై సీపీ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఇలా చంపడం చట్ట విరుద్ధమని, భూమిపై ప్రతి జీవికి జీవించే హక్కు ఉందని, ఎవరూ వీధి జంతువులను చంపడం, కొట్టడం, హాని కలిగించే ఏ ఇతర పనులు చేయవద్దని కోరారు. ఇలాంటి పనులకు ఎవరు పాల్పడ్డా చట్ట పరంగా పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

రాజీయే రాజమార్గం

న్యాయమూర్తి శ్రీమతి కే అనిత

నవతెలంగాణ-నర్సాపూర్

రాజీయే రాజమార్గమని నర్సాపూర్ మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి కే అనిత అన్నారు. బుధవారం నర్సాపూర్ కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కక్షిదారుల మధ్య రాజీ కుదిరించి వీలైన కేసులను కొట్టివేశారు. ఈ సందర్భంగా జడ్జి అనిత మాట్లాడుతూ కుటుంబ తగాదాల్లో కక్ష సాధింపులతో పట్టింపులకు పోకుండా సామరస్యంగా సమస్యలు పరిష్కరించుకోవాలని ఆమె కక్షిదారులకు సూచించారు. భార్యా భర్తలు కుటుంబ సభ్యులు తరచు గొడవలు పడుతూ కేసుల్లో ఇరుక్కొని కోర్టుల చుట్టూ తిరుగుతూ విలువైన సమయాన్ని వృధా చేసుకోవద్దన్నారు. ఇరువురి కుటుంబ సభ్యుల కోరిక మేరకు జడ్జి అనిత వీలైన కేసులను కొట్టివేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు స్వరూప రాణి, న్యాయవాదులు సిబ్బంది ఉన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మండలంలోని కొత్తూరు బీ గ్రామ పరిధిలో గల నారింజ చెక్ డ్యాం వద్ద అపస్మారక స్థితిలో పడి ఉన్న వ్యక్తిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. జహీరాబాద్ రూరల్ ఎస్సై ప్రసాద్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 1వ తారీఖున జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కొత్తూరు బి గ్రామ శివారులోని నారింజ వాగు బ్రిడ్జి ఓ గుర్తు తెలియన వ్యక్తి బాగా మద్యం సేవించి పడి ఉండటాన్ని స్థానికులు గమనించి 108 అంబులెన్స్ ద్వారా జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న అతడు పరిస్థితి విషమించి బుధవారం మృతి చెందాడు. కాగా మృతుని వయస్సు అందాద 40 నుంచి 45 మధ్య ఉంటుందని ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని జహీరాబాద్ కమ్యూనిటీ వైద్యశాలలో భద్రపరిచామని.. ఎవరికైనా మృతుని వివరాలు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

అభినందన పూర్వక ఆత్మీయ సన్నాహక సమావేశం

నవతెలంగాణ-తొగుట



దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు అభినందన పూర్వక ఆత్మీయ సన్నాహక సమావేశం నిర్వహించారు. బుధవారం తొగుట ఎంపీటీసీలకు అభినందన పూర్వక ఆత్మీయ సన్నాహక సమావేశం నిర్వ హించారు. మాజీ మంత్రి హరీష్ రావుతో కలిసి ఎంపీటీసీలకు మేమోటో లు అందించి శాలువతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 5 సంవత్సరాల పాటు ప్రజాజీవితంలో ఎంపీటీసీలుగా పని చేసి ప్రజల హృదయాలను గెలుచుకున్నారని కొనియాడారు. ప్రజా జీవితంలో పదవులు శాశ్వతం కాదని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బసిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీలు వేల్పుల స్వామి, కొమ్ము శరత్, సుతారి లలిత రమేష్, కన్నయ్య గారి కవిత హరికృష్ణ రెడ్డి తదితరులు ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి

నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్



శ్రీశ్రీ రాధా గోవింద మందిరం అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) భక్తి వేదాంత స్వామి ప్రభుపాదుల వారి ఆధ్వర్యంలో జూలై 15వ తేదీన కరీంనగర్‌లో జరిగే శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం రథయాత్ర పోస్టర్‌ను బుధవారం హుస్నాబాద్ క్యాంపు కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఉత్సవ కమిటీ రథయాత్ర కార్యక్రమంలో పాల్గొనాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆహ్వానించారు

రోడ్డు పనులకు ఎమ్మెల్యే స్వంత నిధులు

- వడ్లూర్ గ్రామస్తుల కృతజ్ఞతలు

నవతెలంగాణ-బెజ్జంకి



గుంతలమయమైన రోడ్డుతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందుల ఎదుర్కొంటున్నామని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు వడ్లూర్ గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి స్పందించి తన స్వంత నిధులు వెచ్చించి గుంతలమైయమైన రోడ్డును మట్టితో చదును చేయించారు. రోడ్డు పనులను మండల కాంగ్రెస్ నాయకులు పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు.రోడ్డును మట్టితో చదను చేయించిన ఎమ్మెల్యే కవ్వంపల్లికి పలువురు వడ్లూర్ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, పార్టీ మండల అధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పులి సంతోష్ గౌడ్, నాయకులు శేఖర్, పులి రమేష్, రాములు, జలపతి రెడ్డి తదితరులు పరిశీలించారు.

విద్యార్థుల సంఖ్య పెంచాలి

- డీఈఓ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-బెజ్జంకి



మూతపడిన పాఠశాలను పునఃప్రారంభించుకోవడం ఆనందనీయమని పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని డీఈఓ శ్రీనివాస్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని పోతారం గ్రామంలో గత 15 ఏళ్లుగా మూతపడిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను డీఈఓ శ్రీనివాస్ రెడ్డి స్థానిక అధికారులతో కలిసి ప్రారంభించారు.అనంతరం విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఎంపీడీఓ లక్ష్మప్ప, సెక్టోరల్ అధికారి భాస్కర్, ఎంపీఓ విష్ణు వర్ధన్, ఉపాధ్యాయులు రాములు, పంచాయతీ కార్యదర్శి నాగు జ్యోతి, గ్రామస్తులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని గూడెం అంగన్వాడీ కేంద్రాన్ని ఆరోగ్య కేంద్రం ఎంఈఎం సులోచన బుధవారం సందర్శించిన పరిశీలించారు.ఈ సందర్భంగా 5 సంవత్సరాలలోపు పిల్లలకు అందించాల్సిన పౌష్టికాహారంపై తల్లిదండ్రులకు సులోచన అవగాహన కల్పించారు.అనంతరం బరువు మేళాను నిర్వహించి చిన్న పిల్లలకు తూకం వేశారు.అంగన్వాడీ ఉపాధ్యాయురాలు సరోజన,మహిళలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య చర్యలు తీసుకుంటున్నాం

నవతెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ చర్యలు చేపడుతున్నామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య అన్నారు. బుధవారం దోమల నివారణ నిమిత్తం మురుగు కాలవలో నీరు నిల్వ ఉన్నచోట్ల పిచికారి చేసినట్లు ఆయన చెప్పారు. ఫోగింగ్ సైతం చేస్తున్నమని ఆయన అన్నారు.పరిశుభ్రతకు పట్టణ ప్రజలు కూడా సహకరించాలని ఆయన తెలిపారు. పట్టణ ప్రజలు ఇంటి చుట్టూ నీరు నిల్వకుండా చూసుకోవాలని ఆయన కోరారు.

అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో అభివృద్ధి

- మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-మద్దూరు



అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యమని మద్దూరు ఎంపీపీ బద్దిపడ కృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో కృష్ణారెడ్డి మాట్లాడుతూ అధికారులు ప్రజా సమస్యలపై నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆయన కోరారు. ఉపాధి హామీ చట్టంలో ఉన్న పథకాలను ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. గ్రామాలలో ఇండ్లపైన విద్యుత్ వైర్లు వేలాడుతున్నాయని వెంటనే వాటిని తొలగించాలని కోరారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు అందించాలని కోరారు. త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి, ఏడిఏ రాధిక, తహసీల్దార్ సంజీవ్ కుమార్, ఎంపీడీవో రామ్మోహన్, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

వానకాలం పంటల సాగు నమోదు

నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ గ్రామంలో బుధవారం వానాకాలం సాగు చేసే పత్తి, మొక్కజొన్న, వరి తదితర పంటలను ఏఇఓటీ ప్రణీత నమోదు చేశారు. ఈ సందర్భంగా ప్రణీత మాట్లాడుతూ ఆన్లైన్ నమోదు ద్వారా రైతులకు పంటల కొనుగోళ్లు సులభంగా ఉంటాయన్నారు. ప్రతి ఒక్క రైతు తమ సాగు చేసిన పంటను నమోదు చేసుకోవాలని కోరారు.

ఎంపీటీసీకి కృతజ్ఞతలు

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలం రామవరం గ్రామంలో మండల పరిషత్ నిధుల నుంచి ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రెండు సింగిల్ ఫేస్ మోటార్లను ఇప్పించినందుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఆ మోటార్లను శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులైన ఇన్నాళ్లు ముందుండి నడిపించాలని, ఇకముందు కూడా గ్రామ సమస్యలు తీర్చడం కోసం ముందుంటానని అన్నారు.

ప్రిన్సిపాల్‌ను విధుల నుంచి తొలగించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ

నవతెలంగాణ -సిద్దిపేట కలెక్టరేట్

చేర్యాల పట్టణంలో ఉన్నటు ప్రభుత్వ జూనియర్ కళాశాల పిప్రిన్సిపాల్‌ను విధుల నుంచి తొలగించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్‌కు వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ చేర్యాల పట్టణంలో ఉన్నటు ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్స్ బృందం కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఇంటికి వెళ్లి సత్కరించి, పూల బోకే ఇచ్చి రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. కళాశాల సమయములో విద్యార్థులకు చదువు చెప్పాల్సినవారు విద్యార్థులను వదిలేసి రాజకీయాలు చేస్తున్నారని తెలియ జేశారు. విద్యార్థులకు చదువు చెప్పకుండా వాళ్ళు కాలయాపన చేస్తున్నారని కళాశాల బృందపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. లేనట్లయితే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆముదాల రంజిత్ రెడ్డి, జిల్లా నాయకులు తాడూరి భరత్ కుమార్, రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పని, ఆర్థిక భారంతో సతమతం

- పంచాయతీల్లో కార్యదర్శుల అవస్థలు
- అంతంతలోనే జీపీల నిర్వహణ
- బకాయిల్లోనే అన్ని రకాల బిల్లులు
- పట్టించుకోని ప్రత్యేకాధికారులు

నవతెలంగాణ-బెజ్జంకి

గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులది కీలకమైన పాత్ర ఆదర్శంగా, హరిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేయడం బాధ్యత. గ్రామ సమస్యలను పరిష్కరిస్తూ ముందుకెళ్తున్న జిల్లాలోని కార్యదర్శుల బతుకులు భారంగా మారాయి. ప్రధానంగా ఆర్థిక పరమైన అంశాలు అప్పగించడంతో అప్పులు చేయాల్సి వస్తోందని కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనవరి 30వ తేదీ తో గ్రామాల్లో సర్పంచుల పాలన పూర్తయిన అనంతరం ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ప్రత్యేకాధికారులకు ప్రభుత్వం పాలన బాధ్యతలు. ప్రత్యేకాధికారులు నామమాత్రంగా విధులు నిర్వర్తిస్తుండడంతో కార్యదర్శులపైనే పని భారం పడుతోంది. ఆపై బిల్లులన్నీ బకాయిల్లోనే ఉండడంతో తలనొప్పిగా మారిందనే అపోహలు వినిపిస్తున్నాయి.

బిల్లులు రాక: సుమారు గత ఏడాది కాలంగా వేతనాలు రాకపోవడంతో గ్రామాల్లోని గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనాలందించాలని కార్యదర్శులపై ఒత్తిడి తెస్తున్నారు. మాజీ సర్పంచులు పెండింగ్ బిల్లుల మంజూరీపై ఒత్తిడి చేస్తున్నారు. గ్రామాల్లో సీసీ ఛార్జీలు, ట్రాక్టర్ల ఈఎంఐలు బకాయిల్లోనే ఉన్నాయి. పంచాయతీల నిర్వహణ కార్యదర్శులకు భారంగా మారింది.

కార్యదర్శుల తంటాలు: మిషన్ భగీరథ నీరు సరఫరా ఉండడం లేదని ఎండాకాలంలో ప్రజలు కార్యదర్శులపై ఒత్తిడి తేవడంతో ప్రతి పంచాయతీలో బోర్లు వేయించడం, పాడైన వాటికి రిపేర్లు చేయించడం వటి పనులు చేపట్టారు. నీటి ఎద్దడి లేకుండా అన్ని పనులు చేశారు. నర్సరీల ఏర్పాటుకు మట్టి తరలించడం, విత్తనాలు, ఫర్టిలైజర్స్, గ్రీన్ షెడ్ వంటివి కార్యదర్శులే తెప్పించారు. ట్రాక్టర్ నిర్వహణ ఖర్చులు, శానిటేషన్ పనులు, బ్లీచింగ్ పౌడర్ చల్లించడం, దోమల నివారణకు ఫోగింగ్ చేయించడం, వాటర్ లీకేజీల మరమ్మతులు, విద్యుత్ దీపాల నిర్వహణ వంటి అనేక సమస్యలతో తమపై ఆర్థిక భారం పడుతోందని కార్యదర్శులు వాపోతున్నారు.

జిల్లాలో 499 గ్రామ పంచాయతీలు: సిద్దిపేట జిల్లాలో 499 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 10 మంది గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శులు, 18 మంది గ్రేడ్-2 కార్యదర్శులు, 83 మంది గ్రేడ్-3 కార్యదర్శులు, 272 మంది గ్రేడ్-4 కార్యదర్శులు, 75 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, 32 మంది ఔట్ సోర్సింగ్ కార్యదర్శులు పనిచేస్తున్నారు. జిల్లాలో 9 గ్రామ పంచాయతీలకు పంచాయితీ కార్యదర్శుల ఉద్యోగులు ఖాళీగా ఉన్నారు. రాష్ట్ర ఆర్థిక కమిషన్(ఎస్ఎఫ్ సీ), 15వ ఆర్థిక సంఘం నిధులపైనే ఆధారపడి గ్రామ పంచాయతీ పాలన నడుస్తోంది. 2022 ఆగస్టు నుంచి ఎస్ఎఫ్‌సీ నిధులు మంజూరు కాలేదు.15వ ఆర్థిక సంఘం నిధులు రాకపోవడంతో ఆర్థిక భారం పడి అప్పుల పాలవుతున్నామని కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పేరుకే ప్రత్యేకాధికారులు : సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత గెజిటెడ్ అధికారులకు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ప్రత్యేకాధికారులకు ప్రభుత్వం పరిపాలన బాధ్యతలు అప్పగించింది. పెద్దగా పట్టించుకోకపోవడంతో ఆ భారం కార్యదర్శులపైనే పడుతోంది. బిల్లులు వస్తే ప్రత్యేకాధికారులు, కార్యదర్శి సంతకం చేయాల్సి ఉంటుంది. ఇప్పటికైనా కార్యదర్శులు ఖర్చు పెట్టిన డబ్బులు వెంటనే ఇవ్వాలని,పెండింగ్ బిల్లులతో పాటు జీపీ సిబ్బంది బిల్లులు, ట్రాక్టర్ల ఈఎంఐలు చెల్లించి గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని కార్యదర్శులు కోరుతున్నారు.

గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్థం: మున్సిపాలిటీ కేంద్రాల్లో పారిశుధ్యం కొంత మేరకు మేరుగ్గా ఉన్నా గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. బెజ్జంకి పేరుకే మండల కేంద్రం పారిశుధ్యమంతా అస్తవ్యస్థంగా మారింది. మండల కేంద్రంలో బస్టాండ్ అవరణం నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వైపు రోడ్డుకిరువైపుల మురికి కాల్వల నిర్మాణం చేపట్టారు. ముందు చూపులేకుండా నిర్మించిన మురికి కాల్వలు చెత్త చెదారం, మురుగు నీరుతో నిండిపోయి గ్రామస్తుల జనవాసాల మధ్య నిల్వ ఉంటోంది. దీంతో దోమలకు నిలయంగా మారి పరిసర ప్రాంతాలు దుర్గంధం వెదజల్లుతున్నాయి. ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షానికి మురికి నీరు ఓ గ్రామస్తుడి ఇంట్లోకి చేరింది. మురికి కాల్వల నీరును తరలించడానికి అధికారులు చేపట్టిన తాత్కాలిక చర్యల వల్ల ఓ రైతు పంటకు నష్టం వాటిల్లింది. ఇప్పటికైనా ప్రత్యేకాధికారి అశ్రద్ధ చూపకుండా మురుగు కాల్వలను శుభ్రపరిచి నీరు తరలిపోవడానికి శాశ్వత పరిష్కార కోసం కృషి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



పెట్టిన పెట్టుబడి ఇవ్వాలి



-నూకల నాగరాజు,తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల జిల్లాధ్యక్షుడు.

గ్రామ పాలనకు ఆటంకం కలగొద్దని ఒక్కో కార్యదర్శి గ్రామ పంచాయతీ అవసరాల కోసం బంగారు అభరణాలు తాకట్టు పెట్టి రూ. వేలాది ఖర్చుచేశాం. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తున్నాం. పారిశుధ్య కార్మికులకు కనీస వేతనాల చెల్లించలేని స్థితిలో గ్రామ పంచాయతీలున్నాయి. జిల్లాలో సుమారు 170 గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య కార్మికులకు గత కొద్ది నెలలుగా వేతనాలు చెల్లించలేదు.ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అప్పులు తెచ్చిన పెట్టిన ఖర్చులకు నిధులు మంజూరు చేస్తే మరింత కాలం గ్రామ పంచాయతీ నిర్వహణ సాధ్యమవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీలకు నిధులు మంజూరీ చేసి కార్యదర్శులపై ఒత్తిడి తగ్గించాలి.

నిధుల కొరత వాస్తవమే

-దేవకీదేవి,డీపీఓ సిద్దిపేట.: నిధులున్న మేరకు జిల్లాలోని గ్రామాల్లో పనులు చేపట్టాం. గ్రామ పంచాయతీల్లో నిధుల కొరత ఉన్నది వాస్తవమే. ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని ఎదురుచూస్తున్నాం.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మహిళ రక్షణ చట్టాలు, సైబర్ నేరాలపై అవగాహన
- తొగుట సీఐ షేక్ లతీఫ్

నవ తెలంగాణ- రాయపోల్



బాలికల, మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అపరిచిత వ్యక్తులను నమ్మి మోసపోవద్దని తొగుట సీఐ లతీఫ్ అన్నారు. బుధవారం రాయపోల్ మండలం వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ జాగరూకత దివాస్ సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు విద్యార్థుల, బాలికల, మహిళల రక్షణకు చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, తదితర అంశాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలు, మహిళలు అపరిచిత వ్యక్తులను నమ్మవద్దన్నారు. మహిళలు, బాలికలు మౌనం వీడండి నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు.సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. షీ టీమ్ యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధులు, సైబర్ నేరాలు, ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాలు వాటి పరిణామాలు, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తదితర అంశాల గురించి వివరించడం జరిగిందన్నారు. సోషల్ మీడియా యొక్క పరిణామాలు, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుంచి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల, పిల్లల రక్షణకు ఉన్న చట్టాల పట్ల అవగాహన కల్పించామన్నారు. గతంలో జరిగిన నేరాల గురించి నేరాల భారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలలోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి తెలియజేశాం. మహిళలు గృహహింస, వరకట్నం గురించి శారీరకంగా, మానసికంగా హింసించే అంశాల గురించి, మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. విద్యార్థులు లక్ష్యం, అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల పట్ల వివరించారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి విద్యార్థినిలకు వివరించారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు వేధించిన, అవహేళనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, సిద్దిపేట షీ టీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, స్నేహిత మహిళ సపోర్ట్ సెంటర్9494639498, మహిళ పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435, నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. షీ టీమ్ యొక్క సేవల గురించి తెలిపిన పాఠశాల విద్యార్థిని అభినందించి చిరు కానుక అందించారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ఎస్ఐ రఘుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య , పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్‌ఐటీకి ఎంపికైన బేగంపేట విద్యార్థులు





నవ తెలంగాణ -రాయపోల్

ఐఐఐటీ బాసర రాజీవ్ గాంధీ సాంకేతిక విశ్వవిద్యాలయముకు రాయ పోల్ మండలం బేగంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లకు చెందిన విద్యార్థ్ధులు ఒగ్గు పవన్ కుమార్, ఎర్రుల దీక్షిత ఎంపికయినట్లు పాఠశా ల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ రాయపోల్ మండలం బేగంపేట పాఠశాలకు చెందిన ఒగ్గు పవన్ కుమార్, ఏర్పుల దీక్షిత ఇద్దరు విద్యార్థులకు ఐఐఐటీ బాసరలో సీటు రావడం మాకు ఎంతో గర్వ కారణమన్నారు. మా పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు ఐఐఐటీకి ఎన్నికకావడం మా ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషి ఫలితంగానే సాధ్యం అయిందన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యను బోధించడం జరుగుతుందని, ఇలాంటి మట్టిలో మాణిక్యాలను వెలికితీసే ఘనత ప్రభుత్వ ఉపాధ్యాయులకు సాధ్యం అవుతుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో కూడా కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఫలితాలు రావడమే దీనికి నిదర్శనమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన సన్న బియ్యంతో భోజనం పెడుతూ, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు చేత విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. మా పాఠశాలలో చదివిన ఒగ్గు పవన్ కుమార్, ఏర్పుల దీక్షిత ఇద్దరు విద్యార్థులు ఐఐఐటీ సీటు సంపాదించి, మా పాఠశాలకు, గ్రామానికి, వారి తల్లిదండ్రులకు ఎంతో గొప్ప పేరు ప్రఖ్యాతులు తెచ్చినందుకు పాఠశాల ఉపాధ్యాయ బృందం తరపున ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు.

విద్యార్థి భవిష్యత్తు నిర్మాణంలో పీఈటీలు కీలకం

- వెంకట నర్సయ్య సేవలు ప్రశంసనీయం
- ఎమ్ఎన్ఓ రంగా

నవతెలంగాణ-అక్కన్నపేట



విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు నిర్మాణంలో వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అక్కన్నపేట మండల నోడల్ అధికారి గుగులోతు రంగా తెలిపారు. మల్లంపల్లి పాఠశాలలో పీఇటీగా పనిచేసే ఫిజికల్ డైరెక్టర్‌గా పదోన్నతిపై గౌరవెల్లి పాఠశాలకు వెళ్లిన జంగపల్లి వెంకట నర్సయ్య ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం బుధవారం మల్లంపల్లి ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా రంగా మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు పీఈటీల సమన్వయంతో పాఠశాలలో అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించగలిగామన్నారు. స్వల్ప వ్యవధిలోనే మల్లంపల్లి పాఠశాలలో విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న క్రీడా ప్రతిభాపాటవాలను వెలికితీయడంలో నర్సయ్య కృషి అభినందనీయ ప్రతిభ పాటవాలనుమన్నారు. కేవలం క్రీడా కార్యక్రమాలను కాకుండా సహపాఠ్య కార్యక్రమాల నిర్వహణతో పాటు పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలు పెంచడంలో, పాఠశాలలో మౌళిక వసతుల కల్పనకై దాతలను ఆశ్రయించడంలో ఆయన విశేషంగా కృషి చేసినట్లు చెప్పారు. సన్మాన గ్రహీత వెంకట నర్సయ్య మాట్లాడుతూ గ్రామస్తులు, ఉపాధ్యాయుల సహకారంతో పాఠశాల అభివృద్ధికై అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. తాను పనిచేసే ప్రతి పాఠశాల నుంచి కేవలం క్రీడలే కాకుండా విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ప్రేరణ కల్పిస్తూ వారిలో ఆత్మవిశ్వాసం నింపే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, విద్యార్థులు వెంకట నర్సయ్య దంపతులకు జ్ఞాపికలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ మ్యాక మానస, మాజీ వార్డు సభ్యులు మల్లం మౌనిక, ఉపాధ్యాయులు పంతులు నాయక్ , చందా మురళీధర్, కందుకూరి శ్రీనివాస్, రాజేందర్, కండెం శ్రీనివాస్, లింగయ్య నాయక్, స్వర్గం వెంకన్న, మహ్మద్ ముబీన్ అలీ, బరిగేలా నాగరాజు, సీఆర్పీ శ్రీనివాస్‌లు , సీనియర్ క్రీడాకారులు పబ్బ జేశ్వంత్, బబ్బూరు రామ్‌చరణ్, జనగోని హస్మిక,విద్యార్థిలు పాల్గొన్నారు.....

మద్దతు ధరలను పెంచడం సిగ్గుచేటు

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి

నవతెలంగాణ - కొమురవెల్లి



కేంద్ర ప్రభుత్వం నామమాత్రపు మద్దతు ధరలను పెంచడం సిగ్గుచేటని రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. బుధవారం స్వామినాథన్ కమిషన్ సిఫాం సుల ఆధారంగా రైతులకు మద్దతు ధరలను ప్రకటించాలనీ తహసీల్దార్ లక్ష్మీనారాయణకు పార్టీ నాయకులతో కలిసి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం సత్తిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జూన్ 19వ తేదీన 14 పంటలకు మద్దతు ధరలను పెంచుతూ ప్రభుత్వం ప్రకటించిందనీ గత ఏడాది నిర్ణయించిన ధరలపై ఐదు నుంచి ఏడు శాతం మాత్రమే పెంచారనీ తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు 20 నుంచి 22 శాతం పెరిగితే ఖర్చులను తగ్గించి చూపెట్టి మద్దతు ధరలు పెంచారని తెలిపారు. ధరల నిర్ణయిక కమిషన్ రికమండేషన్లు ప్రధాని నేతృత్వంలోని క్యాబినెట్ పరిగణలోకి తీసుకోలేదనీ పక్కన ఆంధ్ర ప్రదేశ్, కర్నాటక, కేరళ, తరలహాలో రాష్ట్రంలో ధరల నిర్ణయిక కమీషన్ సీఏ సీపీ వేసి రాష్ట్రంలో పండే అన్ని పంటలకు మద్దతు ధరలను నిర్ణయించి అమలు చేయాల్సి ఉంటుందన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలని సీ2 ప్లస్ 50 శాతం పై రైతులకు మద్దతు ధర ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వానకాలం పంటకు సంబంధించి యూరియా, ఎరువులు అందుబాటులో ఉంచాలని ముందస్తు ప్రణాళిక ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బద్దిపడగ కృష్ణారెడ్డి జిల్లా నాయకులు నీల బిక్షపతి ఉల్లం పెళ్లి సాయిలు, దయానంద్, దాసరి చక్రపాణి, గాంధారి శ్రవణాచారి, సార్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు

ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పనుల పరిశీలన

నవతెలంగాణ -నంగునూరు



సిద్దిపేట జిల్లాలోని నంగునూరు మండలం నర్మెట గ్రామ పరిధిలోగల ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 62 ఎకరాల విస్తీర్ణం లో రూ .300 కోట్ల నిర్మాణ వ్యయంతో ఆయుల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపడుతున్నట్టు, ప్రాంగణం నుంచి నిర్మాణ దశలు, డిజైన్‌ల గురించి ఆయిల్ తయారయ్యే విధానం, ఎక్కడెక్కడ ఏఏ నిర్మాణాలు జరుగుతున్నాయనే పూర్తి సమాచారాన్ని మ్యాప్‌ను నిర్మాణాల ఏర్పాటు ప్రదేశాలను చుపిస్తూ క్షేత స్థాయిలో ఆయిల్ ఫెడ్ మెనెజర్ సుధాకర్ రెడ్డి కలెక్టర్‌కు వివరించారు. ఇప్పటివరకు ఓవర్ హెడ్ ట్యాంక్, ల్యాబ్ స్టోరేజ్ బిల్డింగ్, ఫాం పౌడ్ నిర్మాణాలు పూర్తి అయ్యాయని, వర్షాకాలం దృష్టా పిల్లర్ల దశను వేగంగా పూర్తి చెయ్యాలని అన్నారు. లేకుంటే అధికంగా వర్షాలు పడడం వల్ల గుంతలో నీరు నిలవడం వల్ల పనులు అన్ని ఆగిపోయే అవకాశం ఉంది. ఫ్యాక్టరీ నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌లకు తెలపాలని ఆయిల్ ఫెడ్ అధికారులకు సూచించారు. కాంట్రాక్టర్లు ఫ్యాక్టరీ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ తమ కేటాయించిన పనులను యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ పంట దిగుబడి మొదలవుతున్న క్రమంలో ఫ్యాక్టరీ నిర్మాణం వేగంగా పూర్తి చేస్తే రైతులకు లాభం చేకూర్చేలా ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయిల్ ఫెడ్ కర్మాగార ఆవరణలో కొబ్బరి మొక్కను నాటారు. కలెక్టర్ వెంట జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, టీజీ ఆయిల్ ఫెడ్ అధికారులు ఉన్నారు.

అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- పాలు గుడ్లు, పౌష్టికాహారాన్ని అందిస్తారు
- ఐసీడీఎస్ సూపర్వైజర్ రేణుక

నవ తెలంగాణ - మిరుదొడ్డి



గర్భిణీలు, బాలింతలు, విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం వలన మానసికగా ఎదుగుతారని ఐసీడీఎస్ సూపర్వైజర్ రేణుక అన్నారు. బుధవా రం మండలంలోని అదే గ్రామంలో అంగన్వా డి కేంద్రాన్ని సందర్శించి గర్భిణీలను, బాలింతలను పరీక్షించారు.ఈ సందర్భంగా రేణుక మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలకు, బాలింతలకు చిన్న పిల్లలకు అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారం అందించడానికి అంగన్వాడీ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ అర్హులైన వారు తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గర్భిణీలు బాలింతను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాల్లో ప్రతినెల బరువు, తప్పనిసరిగా తులమానం తీసుకోవాలని కోరారు. గ్రామాల్లోని గర్భిణీలు అంగన్వాడి కేంద్రాల ద్వారా ఇచ్చే ఆహారాన్ని పండ్లు, కూరగాయలు, పాలు, గుడ్లు, తీసుకోవడం మూలంగా పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సబ్మిట్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు రామతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మట్టి నమూనా పరీక్షలపై విద్యార్థులకు అవగాహన

- ప్రజ్ఞాపూర్ సెయింట్ మెరీస్ స్కూల్

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



మట్టి నమూనా పరీక్ష విధానంపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఎస్.ప్రతాపరెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సెంట్ మేరీస్ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ప్రతాపరెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా గజ్వేల్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా మట్టి నమూనా పరీక్షలపై ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. మట్టి నమూనా పరీక్షల ఆధారంగా పోషకాలు, మట్టి నమూనా సేకరణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, మట్టి నమూనా పరీక్ష వల్ల కలిగే లాభాలు విద్యార్థులకు వివరించడం జరిగిందన్నారు. మట్టి నమూనా పరీక్ష ఫలితాల ఆధారంగా వివిధ పంటలలో పోషక యాజమాన్యం చేసుకోవాలని సూచించ మన్నారు. నేలలో ఉన్న భూసారాన్ని తెలుసుకోవడం ఎంతో అవసరమని, దీంతో ఎరువుల వాడకంలో అదనపు ఖర్చులు చేయకుండా భూసారాన్ని కాపాడుకుంటూ అధిక సుస్థిర దిగుబడులను పొందవచ్చన్నారు. ఇందుకోసం రైతులు తమ పొలంలోని మట్టిని పరీక్ష చేయించుకోవాలని సూచించారు. మట్టి నమూనా పరీక్ష వల్ల మనకు సూక్ష్మ పోషకాల లోపం ఏదైనా ఉన్నట్టయితే రైతులు దాన్ని ముందుగానే గుర్తించి, ఆ లోపాలను సవరించుకోవడం వలన దిగుబడి తగ్గకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ బాబు నాయక్, ఏఈఓ గణేష్, స్కూల్ కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి, ప్రిన్సిపల్ విజయ్ పాల్ రెడ్డి, రాయప్ప, అధ్యాపకులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ- గజ్వేల్

లోక్ సభ సాక్షిగా హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేయడాన్ని మేము పూర్తిగా ఖండిస్తు గజ్వేల్ పట్టణంలో బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను బుధవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు జస్వంత్ రెడ్డి, బీజేపీ గజ్వేల్ పట్టణ, మండల అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, అశోక్ గౌడ్, బండారు మహేష్ మాట్లాడుతూ ఉగ్రవాదులతో చేతులు కలుపుతున్న కాంగ్రెస్ హిందువులపై విద్వేషం చిమ్మడం ఎంతవరకు సమంజసం? లోక్ సభలో రాహుల్ హిందువులపై విద్వేషపూరితమైన అవమానకర వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి, గాంధీ కుటుంబానికి హిందువులంటే ఎందుకింత ద్వేషం? ఇలాంటి వ్యాఖ్యల పట్ల బేషరుతుగా హిందూ సమాజానికి రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బండారు మహేష్, పెద్యాల శ్రీనివాస్, నాగు ముదిరాజ్, ఏగొండ, పంజాల వెంకట్, మంద వెంకట్, అరవింద్, ఐల మహేందర్, సందీప్, నర్సింహ, వెంకట్ రెడ్డి, సుమతి, కుంకుమ రాణి, నీరజ, వినోద, మమతా సరిత, నవీన్, సాయి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతుంది

- బీజేపీ రాష్ట్ర నాయకులు మాదాడి జస్వంత్ రెడ్డి

నవతెలంగాణ -గజ్వేల్



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతుందని బీజేపీ రాష్ట్ర నాయకులు మాదాడి జస్వంత్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మెదక్ పార్లమెంటు స్థానం నుంచి రఘునందన్ రావు గెలుపొందడంతో ఇక్కడ ప్రాంతంలో బీజేపీ బలపడిందని అన్నారు. సిద్దిపేట జిల్లాలో బీజేపీ క్యాడర్ బలంగా ఉందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్, సిద్దిపేట, హుస్నాబాద్, చేర్యాలతో పాటు మండల పరిషత్, జిల్లా పరిషత్, జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను బీజేపీ దక్కించుకునే ప్రయత్నం చేస్తుందని అందుకు కావాల్సిన అభ్యర్థులను పార్టీ అధిష్టానం గుర్తించి రంగంలో దించుతుందన్నారు. మోడీ నాయకత్వంలో బీజేపీ మూడవసారి అధికారం రావడంతో కార్యకర్తలు నాయకులు ఉత్సాహం పెరిగిందన్నారు. మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు గజ్వేల్ నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి పెడతారని ఆయన అన్నారు. అంతేకాకుండా బీజేపీ పార్టీ పిలుపుమేరకు కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు.

భక్తిరత్న జాతీయ పురస్కారం రావడం గర్వకారణం

-ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి

నవతెలంగాణ- గజ్వేల్



ఆధ్యాత్మిక రంగంలో విశేష కృషి చేసిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపకులు, అధ్యక్షులు రామకోటి రామరాజుకు భక్తిరత్న జాతీయ గౌరవ పురస్కారం పొందిన శుభ సందర్భంగా బుధవారం ఎమ్మెల్సీ యాదవరెడ్డి చేతుల మీదుగా రామకోటి రామరాజుకు శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని నేడు జాతీయ స్థాయిలో భక్తిరత్న గౌరవ పురస్కారం పొంది, నేడు తెలంగాణకే భక్తి రంగంలో ఆదర్శంగా నిలిచాడని కొనియాడారు. రామ నామమే ప్రాణమని గత 25 సంవత్సరాల నుంచి నిర్విరామంగా లక్షల మంది భక్తులచే రామకోటి లిఖింపజేస్తూ వారికి ఆధ్యాత్మిక మార్గాన్ని చూపిస్తూ భక్తిరత్న పురస్కారం పొందడం రామకోటి రామరాజుకే దక్కిందన్నారు. మరెన్నో పురస్కారాలు పొందాలని కోరారు.

పెంపుడు కుక్కలకు రేబిస్ టీకాలు వేయించాలి

ఏడి జనార్దన్ రావు

నవతెలంగాణ-నర్సాపూర్

ప్రపంచ జోనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెంపుడు కుక్కలకు ఈనెల 6 వ తేదీన రేబిస్ టీకాలు వేయడం జరుగుతుందని, పశుసంవర్ధక శాఖ ఏడిఏ జనార్దన్ రావు, బుధవారం తెలిపారు. మూడు నెలలు దాటిన పెంపుడు కుక్కలకు ప్రతి సంవత్సరము ఈ టీకాలు వేయడం జరుగుతుందన్నారు. పెంపుడు కుక్కల యజమానులు కచ్చితంగా ఇంట్లో పెంచుకుంటున్న పెంపుడు కుక్కలకు రేబిస్ టీకాల వేయించాలన్నారు.

వ్యక్తి మరణానికి కారణమైన వ్యక్తి అరెస్ట్

నవ తెలంగాణ- సిద్దిపేట అర్బన్.

రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణానికి కారణమైన వ్యాగనర్ కార్ డ్రైవర్‌ను పట్టుకుని అరెస్టు చేసినట్లు త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం జూన్ 30వ తేదీన దుద్దెడ గ్రామ శివారు హరిత హోటల్ సమీపంలో రాజీవ్ రహదారి ప్రక్కన గుర్తుతెలియని మగ వ్యక్తి శవంను స్వాధీనం చేసుకున్నాము. మృతుని ఆచూకీ తెలుసుకునేందుకు శవాన్ని సిద్దిపేట ప్రభుత్వ హాస్పిటల్ మార్చురీకి తరలించి భద్రపరచి కేసు నమోదు చేసి, ప్రింట్, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసి, అతను సిద్దిపేట పట్టణం ఇందిరమ్మకాలనికి చెందిన యండీ. జహంగీర్(48) గా గుర్తించినట్లు తెలిపారు. శవ పంచనామాలో మృతుడు రోడ్డు ప్రమాదంలో చనిపోయినట్లుగా గుర్తించి నూతన టెక్నాలజీ సాంకేతిక పరిజ్ఞానంతో, చుట్టుపక్కల ఉన్న సీసీ కెమెరాలు ద్వారా వివరాలు సేకరించి, జగదేవ్‌పూర్ మండలం మునిగడప గ్రామానికి చెందిన యండీ ఉస్మాన్ తన వ్యాగనర్ వ్యానును అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి జహంగీర్‌కు డీ కొట్టగా, అతను బలమైన రక్త గాయాలై పై వ్యక్తి మృతిచెందినట్లుగా గుర్తించి అతనిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

ఘనంగా రామాలయ వార్షికోత్సవం



నవతెలంగాణ-మద్దూరు

మండల కేంద్రంలోని రామాలయ 34వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు, పార్నంది ఆంజనేయ శర్మ, రామ్మూర్తి శర్మ పానుగంటి తిరుపతయ్యల వైదిక నిర్వహణలో సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు బీజేపీ నాయకుల ఆర్థిక సహాయం



నవతెలంగాణ -రాయపోల్

బీజేపీ కార్యకర్తలకు కుటుంబ సభ్యులు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని దౌల్తాబాద్ బీజేపీ మండల అధ్యక్షులు సర్వుగారి భూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండలం లింగాయపల్లి తాండ, గొడుగుపల్లి, లింగరాజు పల్లి గ్రామాలలో బాధిత బీజేపీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల బీజేపీ కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలవాలని ఆ కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. లింగాయపల్లి తాండ మాజీ ఉప సర్పంచ్ మంగమ్మ మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించామన్నారు. అలాగే గొడుగుపల్లి గ్రామానికి చెందిన దుర్గని ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించి రూ. 3 వేలు ఆర్థిక సహాయం చేశామన్నారు. అదే గ్రామానికి చెందిన బుర్ర లింగం కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేశామన్నారు. అనంతరం లింగరాజు పల్లి సర్పంచ్ కేత కనకరాజు మామయ్య మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, దుబ్బాక నియోజకవర్గ మన్ కీ బాత్ కన్వీనర్ ముత్యాల శ్రీనివాస్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కురుమ గణేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు రాజు గౌడ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు శ్రీనివాస్, శక్తి కేంద్రం ఇన్చార్జులు రుక్మేందర్, చిక్కుడు స్వామి, బోరింగ్ శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, కరుణాకర్, వెంకటేష్, చంద్రం, రవి కురుమ చంద్రం తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్ అందజేత..



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గూడెం గ్రామ అంగన్వాడీ కేంద్రానికి హైకోర్ట్ న్యాయవాద దంపతులు కవ్వంపల్లి బాబాయి,ఎలుక రవీంద్ర ప్రసాద్ బుధవారం ఫ్యాన్ అందజేశారు.ఉపాధ్యాయుడు పూల్లూరీ ప్రభాకర్, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు సరోజన,గ్రామస్తులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి

- కేసీఆర్ చలవ వల్లే ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు
- గ్రామాన్ని అభివృద్ధికి జడ్పీ ప్రత్యేక నిధులతో ఆదర్శ గ్రామం
- ఐక్యతతోనే గ్రామాన్ని అభివృద్ధి చేశారు
- రైతు సంక్షేమాన్ని గాలికివదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునితా లక్ష్మారెడ్డి





నవతెలంగాణ - మనోహరాబాద్

ఒక మారుమూల గ్రామాన్ని సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాకుండా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దిన ఘనత గ్రామపాలక వర్గందేనని జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్, నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునితా లక్ష్మారెడ్డిలు పేర్కొన్నారు. జడ్పి చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ దత్తత గ్రామం గౌతోజిగూడలో పది లక్షల జడ్పి నిధులతో ఏర్పాటు చేసిన డ్రైనేజి పనులకు ఎమ్మెల్యేతో కలిసి బుదవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చలవల్లే చిన్న గ్రామపంచాయతీలు ఏర్పడ్డాయని తెలిపారు. గతంలో గౌతోజిగూడ అంటే పర్కిబండ గ్రామపంచాయతీలో బాగమని కానీ కేసీఆర్ పంచాయతీల ఏర్పాటులో బాగంగా గౌతోజిగూడ పంచాయతీగా ఏర్పడిందని దాంతో పూర్తి స్థాయిలో అభివృద్ధి జరిగిందన్నారు. పెద్ద పంచాయతీలకు వచ్చిన మాదిరిగానే అన్ని అభివృద్ధి పథకాలు వచ్చాయని పేర్కొన్నారు. పథకాలను సద్వినియోగం చేసుకుని గ్రామపాలక వర్గం సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో ఐకమత్యంగా ఉండి అభివృద్ధి చేసుకున్నారని తెలిపారు. అందులో సర్పంచ్ వెంకటేశర్లు, ఉపసర్పంచ్ పంచమి రేణుకుమార్‌లను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్టు తెలిపారు. కేసీఆర్ హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని పేర్కొన్నారు. గతంలో కేసీఆర్ హయాంలో రైతులకు ముందుగానే రైతు బంధు ఇచ్చేవారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రెండు పెట్టుబడి సహాయాలను అందిచలేదన్నారు. అలాగే రెండు వందల వరకు ఉచిత విద్యుత్ అని, మహిళలకు 2500 వందల రూపాయలు అని, పెన్షన్ నాలుగు వేలు అని చెప్పి ఇప్పటి వరకు ఇవ్వడంలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అటు రైతులను మహిళలను మోసం చేసి గద్దెనెక్కిందని పేర్కొన్నారు. రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి ఆగష్టు అంటూ దానికి నిబందనలు పెడుతున్నట్టు తెలిపారు. ప్రజలను మభ్య పెట్టి ఓట్లు దండుకున్నారు తప్ప ప్రజల సంక్షేమానికి మాత్రం చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. గ్రామానికి ఎలాంటి చిన్న సమస్య వచ్చినా తాను అందుబాటులో ఉంటానని, కష్ట సుఖాల్లో పాలుపంచుకుని అభివృద్ధి పాటుపడతానని తెలిపారు. తాను ప్రతి శుక్రవారం తన స్వగ్రామంలో అందుబాటులో ఉంటానని తెలిపారు. గౌతోజిగూడ గ్రామం నుండి సికింద్లాపూర్ గ్రామానికి ఫారెస్టు నుండి వెల్లే మార్గం గుండా రోడ్డు ఏర్పాటుకు కృషి చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, శ్వింపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ జడ్పీటీసి నారాగౌడ్, ఎంపీటీసి చింతల శ్రీలత ఆనంద్, మండల పార్టీ అధ్యక్షులు రమణ, మాజీ సర్పంచ్‌లు పూల అర్జున్, బడికోలు మాధవరెడ్డి, ఆత్మకమిటీ డైరెక్టర్ బండారు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసాపై ప్రతిష్టాత్మకంగా ప్రజాభిప్రాయ సేకరణ

నవతెలంగాణ-మిరుదొడ్డి



రైతు భరోసా పథకం అమలుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతుంది. కొంతమంది అధికారుల నిర్లక్ష్యం వలన అభిప్రాయ సేకరణ అపహాస్యం అవుతుందనే విమర్శలు లేకపోలేదు. మిరుదొడ్డి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతు భరోసా పై ప్రజా అభిప్రాయ సేకరణ చేపట్టారు. రైతులకు, గ్రామస్తులకు సమాచారం చేరవేయడంలో పూర్తిగా విఫలం కావడంతో ప్రజలు అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో అంతగా కనిపించలేదు. అధికారులు సైతం తూతూ మంత్రంగా ఫోటోల వరకే అభిప్రాయ సేకరణ చేపట్టి చేతులు దులుపుకున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కనీసం స్థానికంగా ఉన్న అధికారులు రైతు భరోసా కార్యక్రమ నిర్వహణపై ప్రజల దృష్టికి సమాచారం వెళ్లడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలకు తెలవకుండా అభిప్రాయ సేకరణ ఎలా చేస్తారని స్థానికులు అధికారులు తీరుపై అసనం వ్యక్తం చేస్తున్నారు.

పదవులు లేకున్నా ప్రజాసేవలో ఉంటాం

ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు

ఘనంగాప్రజా ప్రతినిధులకు సన్మానం

నవతెలంగాణ-నిజాంపేట



పదవులు లేకున్నా ప్రజలకు సేవ చేయడంలో ప్రజలతో కలిసిమెలిసి ఉంటామని, మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు అన్నారు. నిజాంపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలోని ఎంపీటీసీ అందరిని బుధవారం మండల ప్రజాపరిషత్తు కార్యాలయ సిబ్బంది శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా ఎంపీటీసీ కార్యాలయ సిబ్బందిని సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది ఎంపీటీసీ అందరికీ సహకరించినందుకు వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అన్నారు. ఎంపీటీసీల నుండి ఏమైనా ఇబ్బందులు ఎదురైనట్లయితే తప్పుగా భావించకూడదన్నారు. ఎంపీడీవో రాజిరెడ్డి మాట్లాడుతూ ఎంపీటీసీల పదవీకాలం ముగియడంతో వారిని శాలువాతో సన్మానించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎవ్వరికి ఏ పనులు అవసరమున్న చేసి పెడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాజేందర్, ఏపీఓ శ్రీనివాస్, ఏపీఎం రాములు, సీనియర్ అసిస్టెంట్ వినయ్ రెడ్డి, వైస్ ఎంపీపీ అందే ఇందిరా కొండల్ రెడ్డి, చల్మెడ ఎంపీటీసీ బాల్రెడ్డి, నిజాంపేట ఎంపీటీసీ లహరి కృష్ణారెడ్డి, నగరం ఎంపీటీసీ లత, వెంకటాపూర్ ఎంపీటీసీ భాగ్యలక్ష్మి సిద్ధిరాములు, నార్లాపూర్ ఎంపీటీసీ రాజిరెడ్డి, నందిగామ ఎంపీటీసీ లద్ద సురేష్, కార్యాలయ సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్, శ్రీధర్, టీసీలు శశిరేఖ, పంచాయతీ కార్యదర్శులు ఆరీఫ్ హుస్సేన్, నర్సింలు, ప్రశాంత్ గౌడ్, మమత నరసింహారెడ్డి, యాదవ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మట్టి నమూనా పరీక్షతో పోషక యజమాన్యం

నవతెలంగాణ-గజ్వేల్



మట్టి నమూనా పరీక్షల ఆధారంగా పోషక యజమాన్యం చేసుకోవాలని గజ్వేల్ డివిజన్ వ్యవసాయ అధికారి బాబు నాయక్ తెలిపారు. బుధవారం స్కూల్ సాయి హెల్త్ ప్రోగ్రాంలో భాగంగా శ్రీ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మట్టి నమూనా పరీక్షలు నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. మట్టి నమూనా పరీక్షలతో సాగుచేసిన పంటలకు అధిక దిగుబడులు వస్తాయని ఆయన చెప్పారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నేలలో భూసారం తెలుసుకోవాలని ఆయన అన్నారు. అధికంగా ఎరువులు వాడటం వల్ల రైతులు దెబ్బతింటారని ఆయన చెప్పారు. రైతులు పొలాల్లో మట్టి చల్లుకోవాలని ఆయన సూచించారు. మట్టి నమూనా పరీక్షల మూలంగా సూక్ష్మ పోషకాల లోపాలు కనిపిస్తాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏవో నాగరాజు, సెంటి మేరీ హై స్కూల్ చైర్మన్ ఇన్నారెడ్డి, ప్రిన్సిపాల్ విజయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్

నవతెలంగాణ - కొమురవెల్లి



వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు బుధవారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.గ్రామాల్లో సీజనల్ లో సంభవించే ఆరోగ్య సమస్యల పైన, ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన రాపిడ్ రెస్పాన్స్ టీం ల ద్వారా , పాఠశాలలోని విద్యార్థులకు హాస్టల్లోని సిబ్బందికి క్షేత్రస్థాయిలో ప్రజలకు , అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వైద్య అధికారులకు సూచించారు. ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాల పనితీరులను రికార్డులను పరిశీలించారు. ప్రస్తుత సీజనల్ వ్యాధులు సంభవిస్తున్న తరుణంలో, వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, అత్యవసర సమయంలో ఉపయోగించే మందులను అందుబాటులో ఉంచుకోవాలని, జ్వరంతో బాధపడుతున్న వారిని ముందస్తుగా గుర్తించి రక్త నమూనాలు సేకరించి చికిత్స అందించాలని, ఆదేశించారు. ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రజల్ని అప్రమత్తంగా ఉండే విధంగా చేయాలనీ, ఆ సమయంలో మంచినీరు కలుషితం కాకుండా చూసుకోవాలని, శుభ్రమైన మంచినీటిని తాగాలని నీళ్లను వేడి చేసి చల్లార్చి తాగాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆహార పదార్థాలపై ఈగలు, దోమలు కీటకాలు వాలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పాచిపోయిన పులిచిపోయిన ఆహారం తీసుకోకూడదని, సాధ్యమైనంత వరకు వేడి వేడి ఆహారం తీసుకోవాలని, వారి ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు ప్రజలకు వివరించాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలను, సిబ్బంది సమయపాలన పాటించాలని, పిల్లలందరికీ 100 శాతం వ్యాధి టీకాలు అందించాలని, ఆరోగ్య కార్యక్రమాల పనితీరును మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ విపిన్ ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-నంగునూరు



రామస్మైల్ కేర్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల, కేర్ ఈన్ టీ హాస్పిటల్ బృందం ఆధ్వర్యంలో రాజగోపాలపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించినట్లు డా. బాలసునిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దంత పరీక్షలు నిర్వహించి, మందులు, టూత్ పేస్టులు అందించినట్లు తెలిపారు. డా.హర్ష విజయ్ చెవి, ముక్కు, గొంతు పరీక్షలు నిర్వహించి పలువురికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పం చ్, ఎంపీటీసీ, వార్డ్ మెంబెర్స్, జెడ్పీ హెచ్ ఎస్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదరణ లేని నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి రావొద్దు

నవతెలంగాణ-కొమురవెల్లి



ప్రజలలో ఆదరణ లేని నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి రావద్దని ఇటీవల జరిగిన పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి కోసం పనిచేసిన కొమురవెల్లి గ్రామానికి చెందిన ఇద్దరు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరాలని ప్రయత్నం చేస్తున్నారని వారికి ఏమాత్రం విజ్ఞత ఉన్న బిఆర్ఎస్ లోనే ఉండిపోవాలని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్ హెచ్చరించారు,మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మా పార్టీలోకి రావాలని ప్రయత్నం చేశారని మేము వారిని అడ్డుకుంటున్నామని తెలిపారు. అయినా పార్టీలు చేరే ప్రయత్నాలు మానక వారి కుల సంఘాల నాయకులతో రాయబారం చేస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరాలని ప్రయత్నం చేస్తున్నారని వాళ్లను ముమ్మాటికి పార్టీలో చేరకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. మల్లన్న ఆలయ ప్రధాన పదవిలో ఉండి అత్యంత అవినీతికి పాల్పడ్డ నాయకుడే పార్టీలో చేరడానికి రాయబారం నడుపుతున్నాడని వెంటనే అతని ఆలోచన విరమించుకోవాలని చెప్పారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎదగకుండా చేసి మా పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టించి ఇబ్బందులకు గురిచేసి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోకి వస్తాననడం సిగ్గుచేటన్నారు. గత పది ఏళ్లుగా మండలంలో నిజాయితీగా పని చేసి కాంగ్రెస్ పార్టీని నాయకులు కార్యకర్తలు ఎవరు చూస్తూ ఊరుకోరని, ప్రజాబలం లేని మీరు అధికారం కోసం మా పార్టీలోకి వస్తే మేము అడ్డుకుంటామని హెచ్చరించారు, మల్లన్న దేవస్థానంలో ఉద్యోగుల నియామకాలలో ,చిరు వ్యాపారుల వద్ద చేతివాటం ప్రదర్శించి అవినీతి అక్రమాలకు పాల్పడిన మీరు మా పార్టీలోకి వచ్చి మీకు ఉన్న అవినీతి మరకలను మా పార్టీకి రుద్దవద్దని హితవు పలికారు. పార్టీ గెలుపు కోసం నిజాయితీగా పనిచేసిన వారికే కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని అవకాశం కోసం అధికారం కోసం పార్టీలోకి వచ్చే వారిని పార్టీ గుర్తించదని తెలిపారు. మా అనుమతి లేకుండా మీరు మా పార్టీలోకి వచ్చినా మిమ్మల్ని గ్రామాలలో తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జంగని రవి, రాకేం ప్రభాకర్,ఏర్పుల రాజు, మహేష్, ఉప్పల వంశీకృష్ణ, వీరేశం, దేవరాయ రాజు,కనకరాజు, కృష్ణ, బిక్షపతి,శివ, తదితరులు పాల్గొన్నారు

కారు బైక్ డీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్ 501



కారు బైక్ డీ కోని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన నారాయణరావు పేట మండలం జక్కాపూర్ శివారులో బుధవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. జక్కాపూర్ గ్రామానికి చెందిన నక్క కాంతయ్య (57) గుర్రాలగొంది గ్రామంలో అంగడిలో కూరగాయలు అమ్ముకుని తిరిగి ఇంటికి వస్తుండగా జక్కాపూర్ గ్రామ శివారులో సిరిసిల్ల నుంచి సిద్దిపేట వైపు వస్తున్న కారు డీ కోట్టడంతో కాంతయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, నాలుగురు కూతుళ్ల ఉన్నారని తెలిపారు.

వ్యక్తిని ఢీ కొట్టి పారిపోయిన కారు డ్రైవర్ ను పట్టుకున్న పోలీసులు

నవ తెలంగాణ - కొండపాక

ఒక వ్యక్తిని ఢీ కొట్టి పారిపోయిన కారు డ్రైవర్ ను త్రీ టౌన్ సిఐ అధ్వర్యంలో పోలీసులు చాకచక్యంగా టెక్నాలజీతో పట్టుకొని బుధవారం అరెస్టు చేశారు. కొండపాక మండలం దుద్దెడ శివారులో హరిత హెూటల్ సమీపన రాజీవ్ రహదారిపై 48 సంవత్సరాల వ్యక్తి చెట్ల పొదల్లో అనుమానాస్పద స్థితిలో పడి ఉన్న విషయం ఆదివారం జరిగింది. ఈ విషయంలో పోలీసులు విచారణ చేపట్టారు పలుచోట్ల విచారణ చేయగా మృతుడు సిద్దిపేట లోని ఇందిరమ్మ కాలనీకి చెందిన ఎండి జహంగీర్ అని తేలింది. కుక్కింగ్ మాస్టర్ గా పనిచేస్తున్న ఆయన రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో కారు అజాగ్రత్తగా వేగంగా వెళ్ళిన కారు ఆయనను ఢీకొట్టింది. దాంతో అయినా అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలన్నీ సీసీ కెమెరా లో లభించడంతో కారు నంబర్ ఆధారంగా ఎండి ఉస్మాన్ అనే డ్రైవర్ ను పట్టుకొని అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు.

త్రిబుల్ ఐటీలో విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-కోహెడ

మండలంలోని శనిగరం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి పూర్తి చేసిన విద్యార్థులు త్రిబుల్ ఐటీలో అత్యుత్తమ ప్రతిభకనబరిచారు. బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విలేకరులతో మాట్లాడుతూ ఆరుగురు విద్యార్థులకు త్రిబుల్ ఐటీలో సీటు సంపాధించినట్లు తెలిపారు. విద్యార్థులు మడప శ్రావణి, ఆరెల్లి స్ఫూర్తి, బండి శృతి, కొంపెల్లి నందిని, ఠాకూర్ స్నేహబాయ్, గుమ్మడి శ్రీనిధ్‌లు ఎంపికైనట్లు తెలిపారు. పదోతరగతి ఫలితాలలో మంచి ప్రతిభను కనబరిచి బాసరాలో సీటు సంపాధించడం పట్ల సర్పంచ్ జయశ్రీ, జెడ్పీటీసీ శ్యామల, రాష్ట్ర నాయకులు కర్ర శ్రీహరి, ఎంపీటీసీ స్వప్న, బోనాల లావణ్య గ్రామస్థులు, ఉపాధ్యాయులు, తదితరులు విద్యార్థులను అభినందించారు.

త్రిబుల్ ఐటీ బాసరకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

నవతెలంగాణ-మద్దూరు

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ పాఠశాలలో పదవ తరగతి చదివిన 9 మంది విద్యార్థులకు త్రిబుల్ ఐటీ బాసరలో సీటు వచ్చినట్లు ప్రిన్సిపాల్ గుమ్మడి రాజు వెంకన్న బుధవారం విలేకరులకు తెలిపారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిబుల్ ఐటీ కి ఎంపికైన విద్యార్థులు బొప్పె ప్రణీత. అర్జుల ప్రసన్న. చెన్న చందన. ఇరుమాళ్ళ.అఖిల. దండ్ల రిషిత. కొండ విలాస్. చిలువేరు. సుమంత్. బండేలా లోకేష్ రెడ్డి. మిందే అక్షయ లు ఎంపికైనట్లు ఆయన తెలిపారు త్రిబుల్ ఐటీ కి ఎంపికైన విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

బొంపల్లి విద్యార్థికి ఐఐటి బాసర సీటు

సర్పంచ్ బక్కి భాగ్యలక్ష్మి వెంకటయ్య అభినందన

నవ తెలంగాణ - మిరుదొడ్డి

అక్బరుపేట-భూంపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూంపల్లి లో 10 వ తరగతి చదివిన ఉళ్లేంగ్గల వర్ష త్రిపుల్ ఐటీ బాసర లో సీటు సాధించిన ఎంతో సంతోషకరమని భూంపల్లి మాజీ సర్పంచ్ బక్కి భాగ్యలక్ష్మి-వెంకటయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి ఉపాధ్యాయుల బృందం హర్షంవ్యక్తం చేశారు.విద్యార్థులు ఉన్నత చదువు చదివి మంచి మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు.

బాసర త్రిపుల్ ఐటీకి 60 మంది విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-నంగునూరు

బాసర త్రిపుల్ ఐటీ ప్రవేశాలకు బుధవారం వెలువడిన ఫలితాల్లో నంగునూరు మండలం నుండి 60 మంది విద్యార్థులు ఎంపికయ్యారు.

వందశాతం ఫలితాల్లో నంగునూరు మండలం అగ్రస్థానంలో నిలిచింది.అదే విధంగా త్రిపుల్ ఐటీ ప్రవేశానికి కూడా అత్యధికంగా సీట్లు సాధించారు.నంగునూరు ఉన్నత పాఠశాల నుండి 19 మంది, మోడల్ స్కూల్ అక్కెనపల్లి నుండి 8 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంక్షాపూర్ నుండి 6 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్మెట నుండి 15 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గట్ల మల్యాల నుండి ఐదుగురు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మగ్దు%శీ%పూర్,పాలమాకుల, రాజగోపాల్ పేట ల నుండీ ఇద్దరు చొప్పున, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బద్దిపడగ నుండి ఒక్కరూ మొత్తం 60 మంది విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది.

ఐఐఐటీకి దౌల్తాబాద్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు

నవ తెలంగాణ -రాయపోల్ : ఐఐఐటి బాసర రాజీవ్ గాంధీ సాంకేతిక విశ్వవిద్యాలయముకు దౌల్తాబాద్ ఆదర్శ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు కరుణ, వంశీ, సంయుక్త లు ఎంపికయినట్లు ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దౌల్తాబాద్ ఆదర్శ పాఠశాలకు చెందిన కరుణ, వంశీ, సంయుక్త విద్యార్థులకు ఐఐఐటి బాసరలో సీటు రావడం మాకు ఎంతో గర్వ కారణమన్నారు. మా పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు ఐఐఐటికి ఎన్నికకావడం మా ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషి ఫలితంగానే సాధ్యం అయిందన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యను బోధించడం జరుగుతుందని, ఇలాంటి మట్టిలో మాణిక్యాలను వెలికితీసే ఘనత ప్రభుత్వ ఉపాధ్యాయులకు సాధ్యం అవుతుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో కూడా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఫలితాలు రావడమే దీనికి నిదర్శనమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన సన్న బియ్యంతో భోజనం పెడుతూ, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు చేత విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. మా పాఠశాలలో చదివిన కరుణ, వంశీ, సంయుక్త విద్యార్థులు ఐఐఐటీ సీటు సంపాదించి, మా పాఠశాలకు, గ్రామానికి వారి తల్లిదండ్రులకు ఎంతో గొప్ప పేరు ప్రఖ్యాతులు తెచ్చినందుకు పాఠశాల ఉపాధ్యాయ బృందం తరపున ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు.

బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులు

